

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

గురువారం 9 మే 2024 | 9 పేజీలు




## కరీంనగర్ ఎంపీగా బండి సంజయ్ గెలుపును

# ప్రజలు స్వాగతిస్తున్నారు

## ప్రధానమంత్రి నరేంద్రమోదీ



- తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆశీస్సుల కోసమే వచ్చాను
- ప్రజలను ఆకట్టుకున్న మోదీ ప్రసంగం
- హెలీప్యాడ్ వద్దకు చేరుకొని ఘనంగా స్వాగతం పలికిన భాజపా నేతలు
- రాజన్నాలయంలో గోమాత పూజా
- మోదీ బ్యాంక్ బ్యాలెన్స్ రూ.5 లక్షలు
- మోదీ పక్కా లోకల్...! ఆరడుగుల బుల్లెట్ ...!!
- భాజపా కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్

సూర్య, వేములవాడ



2 లో...

## త్రిముఖ పోటీలో

# గెలుపు ఎవరిది

- పూర్వ వైభవం కోసం కాంగ్రెస్..
- హ్యాట్రిక్ సాధించేందుకు బిఆర్ఎస్...
- బోణీ కోసం బిజెపి...
- గెలుపుపై ఎవరి ధీమా వారిదే....

సూర్య పెద్దపల్లి ప్రతినిధి

లోక్ సభ ఎన్నికల సమయం సమీపిస్తున్న కొద్ది ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ లు ప్రచారాన్ని మరింత ముమ్మరంగా సాగిస్తున్నాయి. ఆయా పార్టీల నాయకులు పోటాపోటీగా ప్రచారాలు చేస్తూ, అధినేతలతో సభలు సమావేశాలు నిర్వహిస్తున్నారు. అన్ని పార్టీలు ఈ ఎన్నికలను చాలా ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. కార్యకర్తలు తమ పార్టీ అభ్యర్థిని ఎంపీగా గెలిపించుకోవాలని బూత్ స్థాయిలో అన్ని ఇల్లులు తిరుగుతూ తమ పార్టీ ప్రాధాన్యతను వివరిస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. ఎన్నికలకు ఇంకా ఐదు రోజులే మిగిలి ఉండడంతో త్రిముక పోటీలో గెలుపు ఎవరిని వరిస్తుందో అని సర్వత్ర ఉత్కంఠ నెలకొంది.




2 లో...

# అధికారులు అలర్ట్‌గా ఉండాలి..

- రైతులకు ఇబ్బందులు రానివ్వద్దు..
- ప్రతి రైతు సెల్ నెంబర్ ఎంట్రీ చేయాలి..
- తేమశాతం సరిగా రాగానే ధాన్యాన్ని తూకం వేయాలి..
- రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్
- కొత్తపల్లిలో వరిధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన

సూర్య కరీంనగర్ ప్రతినిధి

అకాల వర్షాలు కురిసే అవకాశం ఉందని, వారం రోజులపాటు అధికారులు అంతా అలర్ట్ గా ఉండాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ దేవేంద్ర సింగ్ చౌహాన్ ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడవకుండా చర్యలు తీసుకోవాలని, రైతులకు నష్టం జరగ కుండా చూడాలని సూచించారు. బుధవారం కరీంనగర్ జిల్లా కొత్తపల్లి లో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన (మిగతా 2లో)



# త్రిముఖ పోటీలో ఎవరిది 'పై చేయి'

## పూర్వవైభవం కోసం కాంగ్రెస్..



పెద్దపల్లి పార్లమెంట్ ఒకప్పుడు కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా ఉండేది. 1962 నుండి ఈ పార్లమెంట్ కు ఎన్నికలు జరుగుచుండగా ఇప్పటివరకు జరిగిన 15 ఎన్నికలలో 9 సార్లు కాంగ్రెస్ గెలుపొంది పెద్దపల్లి ని కాంగ్రెస్ కు కంచుకోటగా మార్చుకుంది. ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ తాత గడ్డం వెంకటస్వామి ఇక్కడ కాంగ్రెస్ పార్టీ నుండి హైట్రిక్ విజయం సాధించిన ఘనత ఉంది. తన తండ్రి గడ్డం వివేక్ వెంకటస్వామి సైతం 2009లో కాంగ్రెస్ పార్టీ నుండి ఎంపీగా గెలుపొందారు. ఆ తరువాత జరిగిన రెండు ఎన్నికలలో కాంగ్రెస్ ఓటమి చెందింది. ఇప్పుడు మరలా పూర్వ వైభవం కోసం కాంగ్రెస్ కసరత్తులు చేస్తుంది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో పెద్ద పెల్లి పార్లమెంటు పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలోను కాంగ్రెస్ గెలుపొందింది. ఇదే ఉత్సాహంతో పెద్ద పెల్లి పార్లమెంట్ ను సైతం కైవసం చేసుకుంటామని కాంగ్రెస్ శ్రేణులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ వంద రోజుల పాలనలో ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదు అంటూ వస్తున్న విమర్శలతో ఒకప్పటి కాంగ్రెస్ కంచుకోటకు పూర్వవైభవం వస్తుందా అంటూ చర్చ నడుస్తుంది..

## హ్యాట్రిక్ సాధించేందుకు బిఆర్ఎస్...



పెద్దపల్లి పార్లమెంట్ స్థానాన్ని వరుసగా రెండుసార్లు కైవసం చేసుకున్న బిఆర్ఎస్ హైట్రీక్ విజయం సాధించేందుకు కసరత్తులు చేస్తుంది. ఇందుకు సరైన అభ్యర్థిగా వరుసగా ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ ను ఇక్కడి నుండి ఎంపీ అభ్యర్థిగా బరిలో దించింది. సింగరేణి కార్మికుడిగా పనిచేసిన కొప్పుల ఈశ్వర్ కు ఈ పార్లమెంట్ పరిధిలోని కోల్ బెల్ట్ ప్రాంతాలపై మంచి పట్టు ఉంది. అయితే ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల లో పార్లమెంటు పరిధిలోని ఏడు అసెంబ్లీ స్థానాలలో ఘోర పరాజయం పొందడం, బిఆర్ఎస్ పార్టీ నుండి ఇతర పార్టీలోకి పెద్ద ఎత్తున వలసలు వెళ్లడం ఆ పార్టీ నేతలను కలవరపెడుతున్నప్పటికీ పది సంవత్సరాల కాలంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి తమను గెలిపిస్తుంది అంటూ గెలుపు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

## బోణీ తెరిచేందుకు బిజెపి...



పెద్దపల్లి పార్లమెంటును ఈసారి ఎలాగైనా కైవసం చేసుకోవాలని బిజెపి నేతలు చూస్తున్నారు. "పెద్దపల్లిలో బిజెపి బోణీ, కేంద్రంలో మూడోసారి మోడీ" లక్ష్యంతో ఇక్కడి బిజెపి శ్రేణులు ప్రచారాన్ని ముమ్మరంగా సాగిస్తున్నారు. ఆ పార్టీ తరఫున నేతకాని సామాజిక వర్గానికి చెందిన గోమాసే శ్రీనివాస్ కు అధిష్టానం టికెట్ కేటాయించింది. గతంలో కాంగ్రెస్ పార్టీ తరఫున ఎంపీగా పోటీ చేసిన శ్రీనివాస్ గట్టి పోటీని ఇచ్చి ఓటమి చెందారు. మూడోసారి మోడీ నినాదంతో దేశవ్యాప్తంగా బిజెపి హవా కొనసాగుతుండడం, పార్లమెంటు పరిధిలో ఉన్న పరిచయాలు శ్రీనివాస్ కు కలిసొచ్చే అవకాశం కనిపిస్తుంది. ఈసారి ఎలాగైనా తమ అభ్యర్థిని గెలిపించుకోవాలని బిజెపి శ్రేణులు, వివిధ హిందూ సంఘాలు మోడీ నినాదంతో ప్రజల్లోకి వెళ్తున్నారు. అయితే పెద్దపల్లి పార్లమెంటులోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో కొన్ని స్థానాల్లో బిజెపిలో వర్గ పోరు నడుస్తుంది. ఆధిపత్య పోరు, అంతర్గత విభేదాలు పెద్దపల్లిలో కమల వికాసానికి కష్టాలను తెచ్చిపెడుతుంది. ఇప్పటికైనా ఆ పార్టీ శ్రేణులంతా ఒక్కతాటిపైకి వచ్చి తమ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేస్తే పెద్దపల్లిలో కమలం వికసించే అవకాశాలు లేకపోలేదు.. మూడు ప్రధాన పార్టీల అభ్యర్థులు గెలుపు పై ఎవరి ధీమా వారు వ్యక్తం చేస్తున్నప్పటికీ విలక్షణ తీర్పు ఇచ్చే ఇక్కడి ప్రజలు ఎవరికి పట్టం కడతారో వేచి చూడాలి....

# కరీంనగర్ ఎంపీగా బండి సంజయ్ గెలుపును ప్రజలు స్వాగతిస్తున్నారు

**సూర్య, వేములవాడ**

రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణంలో భారతీయ జనతా పార్టీ కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ కు మద్దతుగా బుధవారం నిర్వహించిన వేములవాడ జనసభ భారీ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ హాజరయ్యారు. పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా వేములవాడ పట్టణానికి విచ్చేసిన ప్రధాని మోదీకి హెలీప్యాడ్ వద్దకు భాజపా నాయకులు చేరుకొని ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి దర్శనం అనంతరం బహిరంగ సభాస్థలికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ ప్రసంగిస్తూ " దక్షిణకాశీ భగవానుడు రాజరాజేశ్వర స్వామి కి ప్రణామాలు" అంటూ తెలుగులో తన ప్రసంగాన్ని ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆశీస్సులకోసమే వచ్చానని, కరీంనగర్ ఎంపీ గా బండి సంజయ్ గెలుపును ప్రజలు స్వాగతిస్తున్నారన్నారు. ఇది వరకు మూడు విడతల్లో ఎన్నికలు పూర్తయ్యాయని, మూడు విడతల్లో జరిగిన ఎన్నికల్లో ఇండియా కూటమికి పరాభవమే మిగిలిందని, మిగిలిన నాలుగు విడతల్లోనూ భాజపా,ఎన్డీయే కూటమి అభ్యర్థులను గెలిపించేందుకు ప్రజలు సన్నద్ధమయ్యారన్నారు. కరీంనగర్ లో బండి సంజయ్ విజయం ముందే నిర్ణయమైందని ధీమా వ్యక్తంచేశారు. కరీంనగర్ లో ఎవరికీ తెలియని అభ్యర్థిని కాంగ్రెస్ పార్టీ బరిలోకి దింపిందని,కాంగ్రెస్ పార్టీ ఓటమి కరీంనగర్ లో ఖాయమైందన్నారు. బీఆర్ఎస్ పార్టీ ప్రభావం కరీంనగర్ లో మచ్చుకైనా కనిపించడం లేదన్నారు. మీ ఓటు,ఆశీస్సులతోనే ప్రపంచంలో ఐదో పెద్ద ఆర్థిక వ్యవస్థగా దేశాన్ని తీర్చి దిద్దానని, మూడోసారి భాజపా సర్కార్ దిశగా ప్రజలు మరోసారి ఆశీర్వదించి కరీంనగర్ ఎంపీగా బండి సంజయ్ కుమార్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు అభివాదం చేస్తూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన ప్రసంగాన్ని ముగించారు.

**-ప్రధాని మోదీ పై బండి సంజయ్ ప్రశంసల వర్షం**

అనంతరం భాజపా కరీంనగర్ పార్లమెంటు అభ్యర్థి, భాజపా జాతీయ ప్రధానకార్యదర్శి బండి సంజయ్ కుమార్ ప్రసంగిస్తూ చరిత్రలోనే వేములవాడ రాజన్నను ప్రతిష్టాత్మకంగా తొలిసారిగా విచ్చేసి దర్శించుకున్న ఘనత ప్రధానమంత్రి నరేంద్రమోదీ దే అని కొనియాడారు. అందరిలా మోదీకి ఆస్తిపాస్తులు లేవని, ఆయనకు కుట్రలు, కుతంత్రాలు తెలియవని, ఆయన బ్యాంకు బ్యాలెన్స్ కేవలం రూ.5 లక్షలు మాత్రమేనని ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. ప్రజల గుండెల్లో తనదైన శైలిలో ముద్ర వేసుకున్న మోదీ పక్కా లోకల్...! ఆరడుగుల బుల్లెట్ అని బండి సంజయ్ కితాబిచ్చారు.

# వైద్యులపై దాడి చేసిన వ్యక్తులను అరెస్ట్ చేయాలి

### - ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగసాగర్

**సూర్య, మెట్‌పల్లి:-**

గత మూడు రోజుల క్రితం కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుల పై దాడి చేసి హత్య యత్న ప్రయత్నం చేసిన నిందితులను అరెస్ట్ చేసి చర్యలు తీసుకోవాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగసాగర్ డిమాండ్ చేశారు. దాడి జరిగి మూడు రోజులు గడుస్తున్న ఇప్పటి వరకు అరెస్ట్ చేయకపోవడం ఏంటని ప్రశ్నించారు. సస్పెండ్ చేసిన డాక్టర్ శ్రావణ్ కుమార్ ను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. సెక్రెటరీ ఆనంద్ బాబు ,డాక్టర్ జాకబ్ కిరణ్ ,డాక్టర్ విద్యాసాగర్, డాక్టర్ వెంకటరెడ్డి ,డాక్టర్ నిర్మల్ రెడ్డి, డాక్టర్ రమేష్, డాక్టర్ పద్మ ,డాక్టర్ త్రివేణి, డాక్టర్ మానస మెట్‌పల్లి పట్టణ డాక్టర్లు పాల్గొన్నారు .

# అధికారులు అలర్ట్ గా ఉండాలి..

(మొదటి పేజి తరువాయి)

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా స్వయంగా ధాన్యానికి సంబంధిం చిన తేమ శాతాన్ని పర్యవేక్షించారు. ఇప్పటివరకు ఎన్ని క్వింటాళ్ల ధాన్యం కేంద్రానికి వచ్చింది.. డబ్బులు రైతుల అకౌంట్లో జమ అయ్యాయా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఏమైనా సమస్యలు ఉన్నాయా అని రైతులతోనూ మాట్లాడారు. ధాన్యం డబ్బులు సకాలంలో బ్యాంకు ఖాతాలో జమ అవుతున్నాయా అని అక్కడికి వచ్చిన రైతులను అడిగి తెలుసుకున్నారు. మూడు, నాలుగు రోజుల్లోనే బ్యాంక్ ఖాతాలో జమవుతున్నాయని రైతులు కమిషనర్ కు వివరించారు. ఈ సందర్భంగా రిజిస్టర్ ను తనిఖీ చేశారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చిన ప్రతి రైతుకు సంబంధించిన సెల్ నంబర్ ను రిజిస్టర్ల లో నమోదు చేయాలని ఆదేశించారు. ఈ నిబంధనను కచ్చితంగా అధికారులు సిబ్బంది పాటించాలని సూచించారు. దీంతో రైతులకు ఏమైనా ఇబ్బందులు ఉంటే నేరుగా తెలుసుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. సరిగా తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెంటనే తూకం వేసి మిల్లులకు తరలించాలని సూచించారు. తరుగు పేరిట మిల్లర్లు రైతులను ఎలాంటి ఇబ్బందులకు గురి చేయవద్దని పేర్కొన్నారు. రైతులకు ఎక్కడ ఇబ్బంది కలుగకుండా ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. టర్పాలిన్లు, ప్యాడీ క్లీనర్లు రైతులకు అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. అధికారులు తరచూ కొనుగోలు కేంద్రాలను సందర్శిస్తూ ఇబ్బందులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలు తీసుకొచ్చి ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధర పొందాలని కమిషనర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్, సివిల్ సప్లై డీఎం రజినీకాంత్, ఇన్చార్జి డిఎస్ఓ సురేష్ రెడ్డి, మార్కెటింగ్ అధికారి పద్మావతి, డిసిఓ రామానుజ చార్య, డీఆర్డిఓ శ్రీధర్, పలువురు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**ధాన్యం డబ్బులు వచ్చాయా..**

**ఓ రైతు తో ఫోన్లో మాట్లాడిన కమిషనర్**

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని తెలుసుకునేందుకు, రైతులకు భరోసా కల్పించేందుకు పౌరసరఫరాల కమిషనర్ డీఎస్ చౌహాన్ నేరుగా ధాన్యం అమ్మిన ఒక రైతుతో సెల్ ఫోన్లో మాట్లాడారు. వారి సంభాషణ ఈ విధంగా సాగింది.

కమిషనర్ : లచ్చయ్య వడ్లు అమ్మిన డబ్బులు బ్యాంకు ఖాతాలో జమ అయ్యాయా.

**రైతు :** మూడు, నాలుగు రోజుల్లో జమ అయ్యాయి..

**కమిషనర్ :** అన్ని వడ్లు అమ్మినవా..

**రైతు :** ఇంకా కొన్ని అమ్మేవి ఉన్నాయి..

కమిషనర్ : కొనుగోలు కేంద్రంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా..

**రైతు :** ఏం లేవు.. అంతా బాగానే ఉంది..

**కమిషనర్ :** వడ్లు ఎప్పుడు అమ్మినవ్

**రైతు :** మూడు, నాలుగు రోజుల కింద అమ్మిన

**రైతు :** ఇంతకు మీరెవరు మాట్లాడుతున్నది..

**కమిషనర్ :** నేను పౌరసరఫరాల ఆఫీస్ నుంచి మాట్లాడుతున్నా..

**రైతు :** ఉంటా సార్..

కమిషనర్, రైతుకు మధ్య సెల్ఫోన్లో ఈ విధంగా సంభాషణ సాగింది.

# స్పందన విద్యార్థులను అభినందించిన మంత్రి శ్రీధర్ బాబు

**సూర్య, సెంటినరీ కాలనీ**

10 వ తరగతి పరీక్షల ఫలితాల్లో 8వ కాలనీ లోని స్పందన మోడల్ స్కూల్ విజయకేతనం ఎగురవేసింది. ఈ సందర్భంగా బుధవారం ఐటీ ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కమాన్ పూర్ గార్డెన్స్ లో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులను ప్రత్యేకంగా మెడల్స్, శాలువాతో సత్కరించి విద్యార్థులను అభినందించారు. ఇంటర్ లో కూడా బాగా చదివి ఉన్నత లక్ష్యాలు వైపు దూసుకెళ్లాలని విద్యార్థులను సూచించారు. కాలనీలో 2023-24 విద్యా సంవత్సరంలో 28 మంది పరీక్షకు హాజరు కాగా ముగ్గురు విద్యార్థులు 10/10 జీపీఏ సాధించారు. ఈ.పల్లవి 10/10, బి. శ్రీవత్సవ 10/10, ఎండి.రియాన్ 10/10. బి.హరిణి-9.7, ఏం.సౌమిత్ 9.5,బి.రిషిత 9.2, ఈ.శశి వైష్ణవ మణి 9.2, చైతన్య వర్ధన్ 9.0 వరుసగా సాధించారు 28 మందికి 28 మంది పాస్ అయ్యి 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పాశం ఓదేలు యాదవ్, ప్రిన్సిపాల్ రాగినేని రవీందర్ లో మంచి రిజల్ట్స్ సాధించడం పట్ల విద్యార్థులకు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జక్కుల దామోదర్ రావు, వైనాల రాజు,ఐరెడ్డి సంపత్ రెడ్డి, లక్ష్మణరావు, కంద రవి, లక్ష్మణ్ కుమార్, తదితరులున్నారు.



# దేశ వనరులను కాపాడుకోవాలి

## - పేదలకు ప్రయోజనం కలిగించే విధానాలు ఏవి..? - ప్రజా సంఘాల జేఏసీ

**సూర్య, హుజురాబాద్**

ఏ ప్రభుత్వమైనా దేశ వనరులను ప్రజలందరికీ సమాన స్థాయిలో అందించాలని, కానీ కేంద్ర ప్రభుత్వం వనరులన్నీ కార్పొరేట్ సంస్థలకు ధారదత్తం చేస్తుందని, వాటిని మనం కాపాడుకోవాలని ప్రజా సంఘాల జేఏసీ, రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కూరపాటి వెంకట నారాయణ అన్నారు. బుధవారం హుజురాబాద్ పట్టణంలో జేఏసి ఆధ్వర్యంలో ప్రజాస్వామ్యాన్ని రక్షించుకుందాం అనే కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చినప్పటి నుండి మనదేశంలో అనేక ప్రభుత్వ రంగ సంస్థలు ఉండేవని, వాటిని మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత క్రమక్రమంగా విక్రయించడం ప్రారంభించారని అన్నారు. దేశ వనరులన్నీ అదాని, అంబానీ లాంటి కార్పోరేట్ సంస్థలకు మాత్రమే అందుతున్నాయని అన్నారు. ఇప్పటి వరకు ఇద్దరు కార్పొరేటు సంస్థల ఆదాయం 20 నుండి 40 శాతం పెరిగాయని అన్నారు. వనరులన్నీ మోడీ హయాంలో కొద్ది మంది చేతిలోకి పోతున్నాయని, సంపన్నులకు మాత్రమే



ప్రయోజనాలు కలుగుతున్నాయని అన్నారు. మోడీ ప్రభుత్వ హయాంలో తిరోగమన విధానమే (ట్రిక్లింగ్ డౌన్ థియరీ) నడుస్తుందని అన్నారు. సంపన్నులకు మోడీ హయాంలో 23 శాతం పన్నులు విధిస్తుండగా ప్రజలందరికీ 33 శాతం పన్నులు వేస్తున్నారని, దీని వల్ల పేదలు అవస్థలు పడుతున్నారని అన్నారు. ఇంత వరకు ఏ ప్రభుత్వ హయాంలో లేని పన్నులు పాల మీద, డైపర్స్ మీద, గాజుల మీద, పేలాల మీద వేసిన ఘనత మోడీ కి దక్కిందని అన్నారు. బిజెపి ప్రభుత్వ విధానాలతో ప్రభుత్వ విద్యాసంస్థలన్నీ నిర్వీర్యమై అధోగతిపాలయ్యాయని, ప్రైవేటు యూనివర్సిటీలు, విద్యాసంస్థలు కార్పొరేట్ల చేతిలోకి వెళ్లాయని అన్నారు. తెలంగాణ ఏర్పడ్డ నాటి నుండి బిజెపి ప్రభుత్వం ఒక్క విభజన హామీ కూడా పూర్తి చేయకుండా మోసం చేసిందని అన్నారు. కాజీపేటలో ఏర్పాటు చేయవలసిన కోచ్ ఫ్యాక్టరీ లాతూరుకు మోడీ పంపారని ఆయన అన్నారు. తెలంగాణకు వ్యతిరేకంగా మోడీ పనిచేస్తున్నారు అనే దానికి ఇదే పెద్ద ఉదాహరణ అని అన్నారు. జన గణన పై ఎందుకు స్పందించరని, ఈ మౌనం దేనికి అని ఆయన అన్నారు. బీసీలు ఎదుర్కొనే సమస్యలపై ఎలాంటి చట్టాలు చేయడం లేదని అన్నారు. దక్షిణ భారతదేశం నుండి నిధులు తీసుకుని వెళ్లి ఉత్తర భారత దేశంలో ఖర్చు చేస్తున్న మాట వాస్తవం కాదా అని ఆయన ప్రశ్నించారు. అభివృద్ధి నిరోధక విధానాలు అవలంబిస్తున్న మోడీని గద్దె దించేందుకు ప్రతి ఒక్కరు నడుం బిగించాలని ఆయన అన్నారు. గత ఎన్నికల్లో కేసీఆర్ ను ఓడించినట్లుగానే ఈ ఎన్నికల్లో మోడీని ఓడించాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో జేఏసీ వైస్ చైర్మన్, కాకతీయ యూనివర్సిటీ జర్నలిజం ఇంచార్జీ డాక్టర్ సంగాని మల్లేశ్వర్, డాక్టర్ నల్లాని శ్రీనివాస్, డాక్టర్ చందా మల్లయ్య, డాక్టర్ వంగాల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి,ఎంఎల్ఏ గంగుల కమలాకర్ జన్మదినం సందర్భంగా మెగా రక్తదాన శిబిరం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ ఎంఎల్ఏ మాజీ మంత్రి గంగుల కమలాకర్ జన్మదినం సందర్భంగా ఆయన వ్యక్తిగత సహాయకులు ఐత కిషన్ ప్రసాద్ ఆధ్వర్యం ఎంఎల్ఏ ఇంట్లో ఈ మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేయర్ సునీల్ రావు, నగర టీఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ చల్ల స్వరూప రాణి



హరీ శంకర్ ఈ మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో బోనాల మల్లికార్జున్ కర్ర సూర్య శేకర్, 42వ డివిజన్ బీఆరస్ పార్టీ యువ నాయకులు మేచినేని పవన్ రావు ,జవ్వాజి హరికృష్ణ, లకవత్ రవి నాయక్ ,తదితరులు రక్తదానం చేశారు.సుమారు 50 మంది గంగుల కమలాకర్ అభిమానులు కార్యకర్తలు రక్త దానం చేయడం జరిగింది. కరీంనగర్ ప్రధాన హాస్పటల్ వారు ఈ బ్లడ్ శాంపిల్స్ సేకరించడం జరిగింది. గంగుల కమలాకర్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని వారు నిండు నూరేళ్ళు ఆయుర్ ఆరోగ్యాలతో ఉండాలని వారికి ఆ వేంకటేశ్వర స్వామి మరింత శక్తి ప్రసాదించాలని... గంగుల కమలాకర్ ఇంకా వారు ప్రజా సేవలు



అందించాలని గత 15ఏండ్లు గా ఎంఎల్ఏ గా మంత్రిగా కరీంనగర్ నగరానికి వారు చేసిన సేవ అభివృధి కార్యక్రమాలు ఇంకా కొనసాగాలని ఆయన అభిమానులు కార్యకర్తలు ఆకాక్షించారు.



# ఘనంగా మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ 57 వ జన్మదినం సందర్భంగా బుధవారం నగరంలోని కరీముల్లా షా దర్గాలో చాదర్ సమర్పి ంచడం జరిగింది. ఈ కార్యక్రమం మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు మమ్మద్ తాజుద్దీన్ ఆధ్వర్యంలో జరిగింది పొన్నం ప్రభాకర్ విద్యార్థి దశ నుండి 1987లో ఎస్ఆర్ఆర్ కాలేజ్ నుండి రాజకీయ జీవితం ప్రారంభించిన పొన్నం ప్రభాకర్ ఎస్సార్ఆర్ కాలేజ్ అధ్యక్షులుగా ఎన్ఎస్ఐ జిల్లా అధ్యక్షు లుగా, ఎన్ఎస్ఐ రాష్ట్ర అధ్యక్షులుగా యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మార్క్ ఫెడ్ చైర్మన్గా ఎంపీగా ఎంపీల ఫోరం కన్వీనర్ గా మంత్రిగా ఎన్నో ఉన్నతమైన పదవులు చేపడుతూ ఇంతవరకు వచ్చినారని అన్నారు. ఇంకా వారు ఎన్నో ఉన్నతమైన పదవులు చేపట్టాలని వారు ఆరోగ్యాలతో చల్లగా ఉండాలని కరిముల్లా షా దర్గాలో చాదర్ సమర్పించి దువా చేయడం జరిగింది. ఈ చాదర్ సమర్పన కార్యక్రమంలో కాంగ్రెస్ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు ముమ్మద్ ఖలీమ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు లాయిక్ ఖాదిరి, రాష్ట్ర పిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ సమద్, నవాబ్ ,అబ్దుల్ కరీం ,డాక్టర్ నిజాం, సలీం, ముజాహిద్ భారీ, బషీర్ ,అక్బర్, ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు

**సూర్య వీణవంక**

వీణవంక మండల కేంద్రంలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ 56 వ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ వద్ద కేక్ కట్ చేసి అనంతరం పండ్లు, స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎండీ. సాహెబ్ హుస్సేన్ మాట్లాడుతూ ఎన్ఎస్ యుఐ నుండి కాంగ్రెస్ పార్టీ జెండా మోస్తూ రాష్ట్ర మార్క్ ఫెయిడ్ చైర్మెన్ గా, పార్లమెంట్ సభ్యులుగా, ఎమ్మెల్యే గా, రాష్ట్రమంత్రి గా వివిధ హోదాలలో ప్రజలకు సేవలు చేస్తున్న పొన్నం మరిన్ని మంచి పదవులు చేపట్టాలని, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గంగాడి రాజిరెడ్డి, చదువు జయపాల్ రెడ్డి, ఈదునూరి పైడి కుమార్, నల్ల కొండల్ రెడ్డి, మేకల ఎల్లారెడ్డి, మాదాసి సునీల్, మాజీ సర్పంచ్ కర్ర తిరుపతి రెడ్డి, కర్ర కుమార్ రెడ్డి, నల్ల కొండల్ రెడ్డి, పర్లపెల్లి ప్రసాద్, మాసాడి చొక్కా రావు, అంబాల రంగయ్య, ఆలేటి శ్రీపాల్ రెడ్డి, జగన్ రెడ్డి, చింతల తిరుపతి రెడ్డి, కొత్తిరెడ్డి రవీందర్ రెడ్డి, ఒరేం శ్రీనివాస్, దాసరపు రమేష్, మోహన్ రెడ్డి, గట్టయ్య, రాం గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# నిఫా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



నేషనల్ ఇంటిగ్రేటెడ్ ఫోరమ్ ఆఫ్ ఆర్టిస్ట్స్, యాక్టివిటీస్ (నిఫా) తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కరీంనగర్ పట్టణం ఒకటో డివిజన్ తీగలగుట్టపల్లి కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ నియామకం జరిగింది.ఢిల్లీలో జరిగిన నిఫా జాతీయ కార్యవర్గ సమావేశంలో కోలగని శ్రీనివాస్ ను తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా నియమించారు. ఈ సందర్భంగా కొలగానీ శ్రీనివాస్ మాట్లాడుతూ పలు స్వచ్ఛంద సామాజిక కార్యక్రమాలు చేపడుతున్న నిఫా ఆర్గనైజేషన్ లో భాగస్వామినైనందుకు సంతోషంగా ఉందన్నారు. తనపై నమ్మకంతో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాధ్యతను అప్పగించిన నిఫా జాతీయ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా నిఫా ఆధ్వర్యంలో స్వచ్ఛంద , సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టడానికి తన వంతుగా కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. నిఫా జాతీయ కార్యవర్గ సమావేశాలు అనంతరం కార్పొరేటర్ కొలగని శ్రీనివాస్ రాష్ట్రపతి భవన్ ను సందర్శించారు.

# ఎమ్మెల్యే గంగులకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్కి కలిసి వారికి జన్మదిన శుభాకాంక్షలు రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ తెలియజేశారు. వీరి వెంట బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుంజపడుగు హరిప్రసాద్, కెమసారం తిరుపతి తదితరులు ఉన్నారు.



# చొప్పదండిలో ఘనంగా మంత్రి పొన్నం జన్మదిన వేడుకలు

**సూర్య చొప్పదండి**

రాష్ట్ర బిసి సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదినం వేడుకలు చొప్పదండి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్, పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ చౌరస్తా లో కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు.ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ విద్యార్థి నాయకులుగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించి రాష్ట్ర అధ్యక్షులుగా, ఎంపిగా, ఎంపిల ఫోరమ్ అధ్యక్షులు గా పదవులు నిర్వహించి అంచెలు అంచెలు గా ఎదిగారని కొనియాడారు. భవిష్యత్ లో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గుర్రం నీరజ,మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పెరుమాళ్ళ గంగయ్య గౌడ్,కొట్టె అశోక్,ముద్దం మహేష్ గౌడ్, కడారి శంకర్,మునిగాల సుధాకర్ గౌడ్,నిజానపురం చందు,పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు

**సూర్య తిమ్మాపూర్**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామంలో బుధవారం బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ పుట్టిన రోజు సందర్భంగా మన్నెంపల్లి కాంగ్రెస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా కేక్ కట్ చేయడం జరిగింది. బడుగు బలహీన వర్గాల ఆశ జోతి పేదల పెన్నిధి, తెలంగాణ పోరాట యోధుడు తెలంగాణ గౌడ ముద్దు బిడ్డ పొన్నంకు ఆ భగవంతుడు అశీసులు ఉండాలని మరెన్నో జన్మదిన వెడకలు జరుపు కోవాలని కోరారు.ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా మాజీ సర్పంచులు గడ్డం సుగుణ శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ అధ్యక్షులు ఎస్ ఎల్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు తూముల శ్రీనివాస్ నాయి, ప్రధాన కార్యదర్శి రావుల శ్రీనివాస్ గౌడ్, %౦౩% సెల్ అధ్యక్షులు పార్నంది కిషన్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గోదార చరణ్ కుమార్, మండల్ నాయకులు గుంటి శ్రీనివాస్, అధికార ప్రతినిధి తాళ్లపల్లి కిరణ్ గౌడ్, బుర్ర కనుకయ్య గౌడ్,పొట్ట శ్రీనివాస్ యాదవ్, సింగల్ విండో డైరెక్టర్ నాంపల్లి అంజయ్య,బోయిని ఎల్లయ్య, దుర్గం మధునయ్య, సానగొండ సంపత్,కొయ్యడ సమ్మయ్య గౌడ్,పార్నంది దుర్గయ్య, దుర్గం శ్రీనివాస్,కొయ్యడ తిరుపతి గౌడ్, కొయ్యడ రాములు గౌడ్, పల్లె లక్ష్మారెడ్డి, అశోద రాయమల్లు, సానగొండ స్వామి, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవం

**సూర్య జగిత్యాల**

ప్రపంచ రెడ్‌క్రాస్, రెడ్ క్రెసెంట్ దినోత్సవం సందర్భంగా జగిత్యాల టిఆర్ నగర్ లో బస్తీ దవాఖాన వద్ద రెడ్‌క్రాస్ రెడ్ క్రెసెంట్ దినోత్సవ వేడుకలు బుధవారం నిర్వహించారు.

అనంతరం మొబైల్ మెడికేర్ యూనిట్ వైద్య శిబిరం నిర్వహించారు. జగిత్యాల జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి ద్వారా బుధవారం ఉదయం 11–30 గంటల ప్రాంతంలో జరిగిన ఈ కార్యక్ర మంలో పూర్వ జిల్లా సంక్షేమశాఖ అధికారి, వెటర్నరీ ఎడి డా.బోనగిరి నరేష్, ఎస్ సి కార్పొరేషన్ ఈడి కుందారపు లక్ష్మినారాయణ, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కమిటీ సెక్రటరీ మంచాల కృష్ణ జిల్లా కమిటీ సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్ దవాఖాన వైద్యులు డా.సందీప్, వైద్య



సిబ్బంది, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, ఉమెన్ ఎంపోవర్ మెంట్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు. ప్రపంచ రెడ్‌క్రాస్ రెడ్ క్రెసెంట్ దినోత్సవం ను పురస్కరించుకుని కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెడ్ క్రాస్ ద్వారా పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడంతో పాటుగా అత్యవసర పరిస్థితులలో ప్రాణాలు కాపాడడానికిగాను రక్తదాన శిబిరాలు నిర్వహిస్తూ, పలు సామాజిక కార్యక్రమాలు జరుపుతున్నందుకుగాను హర్షం వ్యక్తం చేశారు. రెడ్ క్రాస్ కమిటీ సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ ఇంటర్నేషనల్ కమిటీ ఆఫ్ రెడ్‌క్రాస్‌ను ప్రారంభించి నోబెల్ శాంతి బహుమతిని గెలుచుకున్న మొదటి వ్యక్తి హెన్రీ డ్యూనాంట్‌ను స్మరించుకోవడానికి గాను ప్రతి సంవత్సరం మే 8 న ప్రపంచ రెడ్‌క్రాస్ రెడ్ క్రెసెంట్ దినోత్సవం జరుపుకుంటారని వివరించారు జిల్లా కమిటీ చైర్నర్సన్ గా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా ఆధ్వర్యంలో జిల్లా రెడ్ క్రాస్ ద్వారా రక్తదాన శిబిరాలు, వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని శ్రీనివాస్ వివరించారు.



## రైతులు పండించిన ప్రతి గింజ కొనుగోలు చేస్తాం

### - పౌర సరఫరాల కమీషనర్ డి ఎస్ చౌహాన్

**సూర్య జగిత్యాల**

రైతులు పండించిన వరి ధాన్యం ప్రతీ గింజ ను కొలుగోలు చేస్తామని పౌరసరఫరాల కమీషనర్ డి.ఎస్. చౌహాన్ అన్నారు. బుధవారం మల్యాల మండలం రామన్న పెట్ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు పండించిన వరి ప్రతీ గింజను కొనుగోలు చేస్తామని, రైతులకు సహకరిస్తామని, భరోసా కల్పిస్తామని తెలిపారు. గత రెండు మూడు రోజుల నుండి పలు జిల్లాల్లో పర్యటిస్తున్నామని, అకాల వర్షాల వలన రైతులు భయపడాల్సిన అవసరం లేదని, ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని, ప్రతీ గింజను కొంటామని తెలి పారు. ఎండ ఉన్న సమయంలో ధాన్యం తూకం వేసి సంచుల్లో నింపా లని అన్నారు. ధాన్యం తేమ శాతం ఆయన పరిశీలించారు. కల్లాల లో ఉన్న ధాన్యం రైతుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. గన్నీ సంచులు, టార్పాలిన్ అవసరం మేరకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అనంతరం కేంద్రంలో నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలిం చారు. ధాన్యం కొనుగోలు చేసిన రైతుకు డబ్బుల చెల్లింపు విషయం రైతుకు ఫోన్ చేసి స్వయంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాంబాబు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సంపత్ రావు, జిల్లా వ్యవసాయ అధికారిణి వాణి, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్ రావు, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ హతిరాం, తదితరులు, రైతులు పాల్గొన్నారు.

## లారీని ఢీ కొట్టిన బైక్

**సూర్య మేడిపల్లి**



మండలంలోని దమ్మన్న పేట్ గ్రామంలో ఎదురుగా వడ్ల లోడ్ బస్తాలతో వస్తున్న లారీ నీ అతివేగంగా ద్విచక్ర వాహనం నడుపుతూ లారీని ఢీ కొట్టిన ఘటనలో ద్విచక్ర వాహనం పై ఉన్న ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. వివరాలలోకి వెళితే కల్వకోట గ్రామానికి చెందిన కటకం వంశి17,అదే గ్రామంలో బీహార్ నుంచి వచ్చిన హమాలీ కూలి సోను కుమార్ లు బైక్ పై దమ్మన్న పేట్ వెళ్ళే మార్గంలో అటువైపు నుండి వస్తున్న లారీ నీ బైక్ నడుపుతున్న వంశీ డీ కొట్టడంతో బైక్ పై ఉన్న ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే అంబులెన్స్ సహాయంతో వీరిద్దరినీ జగిత్యాల జిల్లా ఆసుపత్రికి తరలించారు.



## నబి కుటుంబానికి ఆదర్శ యూత్ చేయూత

**సూర్య -కోరుట్ల**

మండలం లోనిమాదాపూర్ గ్రామానికి చెందిన మహమ్మద్ నబిసౌదీ దేశంలో ఇటీవల మరణించాడు. మాదాపూర్ గ్రామంలోని ఆదర్శ యూత్ సభ్యులు ఆయన కుటుంబానికి చేయూతనిచ్చేందుకు ముందుకు వచ్చి బుధవారం వారి కుటుంబ సభ్యులకు 85 వేల 16 రూపాయలను జడ్పిటిసి దారిశెట్టి లావణ్య రాజేష్ చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందించారు. కార్యక్రమంలో ఫ్యాక్స్ చైర్మన్ గడ్డం ఆదిరెడ్డి, యూత్ అధ్యక్షుడు బాదినేని కాశిరెడ్డి, ఆదర్శ యూత్ సభ్యులు ఉన్నారు.

## సివిల్ సప్లై ప్రిన్సిపల్ సెక్రెటరీ కలిసిన ఎస్పి

**సూర్య జగిత్యాల**



వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన కోసం బుధవారం జగిత్యాల జిల్లాకు విచ్చేసిన ఫుడ్ అండ్ సివిల్ సప్లై ప్రిన్సిపల్ సెక్రెటరీ డీఎస్ చౌహాన్ ను జగిత్యాల జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రస్తుతం సివిల్ సప్లై ప్రిన్సిపల్ సెక్రటరీగా ఉన్న డిఎస్ చౌహాన్ గతంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎస్పీగా పనిచేశారు.

## ఘనంగా మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు

**సూర్య మల్యాల**

రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుక సందర్భంగా యూత్ పట్నం అధ్యక్షులు కట్కం వినయ్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారంమండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి పంపిణీ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసిలు దారం ఆదిరెడ్డి వీరబత్తిని శోభారాణి కాంగ్రెస్ నాయకులు నేరెళ్ల సతీష్ రెడ్డి శనిగారపు తిరుపతి తిరుపతి గౌడ్ దూడం రామాంజనేయులు నల్లపుమల్లేశం తదితరులు పాల్గొన్నారు.





## ఆదాని అంబానీ లను పెంచి పోషిస్తున్న మోడీ...

### - తెలంగాణకి మోడీ చేసిందేమిటి..?

### - విభజన హామీలు నెరవేర్చలేదు -టీజేయస్ చీఫ్ కోదండరాం

**సూర్య మెట్‌పల్లి:-**

కేంద్రంలో పరిపాలన సాగిస్తున్న నరేంద్ర మోడీ ఆదాని, అంబానీ లను పెంచి పోషిస్తూ వాళ్ళ ఆస్తులు పెంచుతున్నాడు తప్ప దేశానికి చేసింది ఏమీలేదని.ప్రత్యేక రాష్ట్రం అవిర్భావం తరువాత తెలంగాణకు ప్రధాని మోడీ చేసిందేమిటని టీజేయస్ చీఫ్ కోదండరాం ప్రశ్నించారు. బుధవారం మెట్‌పల్లి పట్టణంలో జరిగిన టీజేయస్ నియోజకవర్గ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు తర్వాత రెండు తెలుగు రాష్ట్రాలకు అమలు చేయాల్సిన విభజన హామిల్ని తుంగలో తొక్కరన్నారు. కనీసం వరంగల్ లో ఏర్పాటు చేస్తానన్న రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ని కూడా ఏర్పాటు చేయలేదన్నారు. స్వామి సోమనాథం కమీషన్ సిఫారసులు అమలు చేయకుండా , రైతువ్యతిరేక చట్టాలను తీసుకువచ్చి వ్యయసాయాన్ని నిర్వీర్యం చేశారన్నారు. రైతుల్ని, పేదల్ని ఆదుకోకుండా ఒక్క ఆదానిని, అంబానిని కోటీశ్వరులుగా చేస్తే సరిపోదన్నారు. కార్పొరేట్ రంగాన్ని ప్రోత్సహించడం కోసమే ధరల్ని పెంచి పేద, మధ్యతరగతి వ్యాపారులు కనుమరుగెయ్యేలా కుట్ర చేశారన్నారు. ప్రత్యేక రాష్ట్రం అందించిన సోనియాగాంధీ కోసం, రాహుల్ గాంధీ ఇచ్చిన హామీల కోసం ప్రస్తుతం ఇండియా కూటమికి టీజేయస్ మద్దతు ఇవ్వడం జరుగుతుందని, తాజా లోక్ సభ ఎన్నికల్లో మన రైతు నాయకుడు జీవన్ రెడ్డిని బారి మెజారిటీతో గెలిపించుకుందాం అన్నారు. ఈ సదస్సులో టీజేఎస్ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి కంతి మోహన్ రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగ రావు, టీజేఎస్ జిల్లా అధ్యక్షుడు చుక్క గంగారెడ్డి, కాంగ్రెస్, టీజేఎస్ నాయకులు చింతకుంటా శంకర్, అల్లూరి మహేందర్ రెడ్డి, రెబ్బటి మల్లయ్య యాదవ్, కంతి రమేష్, పసునూరి శ్రీనివాస్,వన్నెల శశి, తెడ్డు ఆనంద్, జిల్లపల్లి దిలీప్, శనిగారపు అశోక్, మ్యాన సతీష్, రాంపల్లి శ్యామ్, రంజాన్, రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు.

## అడవులను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత

### - డి ఎఫ్ ఓ. వెంకటేశ్వరరావు

**సూర్య,రాయికల్**

అడవులను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా అటవీశాఖ అధికారి వెంకటేశ్వరరావు అన్నారు.రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలోని అటవీని ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన ఉపాధి హామీ కూలీలతో సమావేశమై ఇంకుడు గుంతలపై అవగాహన కల్పించారు.ఇంకుడు గుంతలు తీయడం వల్ల వర్షాకాలంలో నీరు భూమిలో ఇంకే విధంగా ఉంటుందని, తద్వారా భూమిలో భూగర్భ జలాలు పెరిగే అవకాశం ఉంటుందని అన్నారు.వర్షాలు పడడం వల్ల పంటలు సమృద్ధిగా పండుతాయని సూచించారు.అడవులను కాపాడుకోవడం వల్ల స్వచ్ఛమైన గాలి లభిస్తుందని,ఉష్ణోగ్రతను తగ్గించే అవకాశం ఉంటుందని అన్నారు.గ్రామంలోని ప్రతి ఒక్కరూ వారి ఇండ్లలో పండ్ల మొక్కలు పెంచుకున్నట్లయితే వాటి వల్ల పండ్లు లభిస్తాయని,పర్యావరణాన్ని కాపాడిన వాళ్ళం అవుతామని అన్నారు. అనంతరం అడవిని సందర్శించి అడవిని ఎవరైనా నరికి నట్లయితే అటవీ చట్ట ప్రకారం కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు.అధికారులు పాడవ సంరక్షణ పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎఫ్ ఆర్ ఓ ప్రణీత్ కౌర్,డిప్యూటీ ఎఫ్ ఆర్ ఓ. రవికుమార్,ఎఫ్ బి ఓ నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటాం

**-అకాల వర్షం బాధాకరం**

**-పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

అకాల వర్షానికి నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటామని రైతులెవరు అధైర్య పడవద్దని కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకుంటుందని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. బుధవారం కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో ఐకెపి, సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఐకెపి కొనుగోలు కేంద్రాలను పరిశీలించి రైతులకు భరోసా కల్పించారు. మంగళవారం కురిసిన అకాల వర్షానికి రైతులు పండించిన తడిసిన వరి ధాన్యం రైతులను తప్పకుండా ఆదుకుంటామని అదే విధంగా మామిడి పండ్లతోట రైతులకు ఇబ్బందులు లేకుండా వారి పంట నష్టతాన్ని నమోదు



చేయించి పరిహారం అందించడానికి కృషి చేస్తామన్నారు. వెంటనే అధికారులు నష్టపరిహారాన్ని నమోదు చేయాలని ఆదేశించారు. గత ప్రభుత్వాలయంలో నాయకులు వచ్చి పంట నష్టాన్ని చూసిపోయిన విధంగా కాకుండా మా ప్రభుత్వంలో అధికారులు క్షేత్రస్థాయిలో మా నాయకులతో కలిసి తిరిగి పంట నష్టాన్ని పరిశీలించడం జరుగుతుందన్నారు. నష్టపోయిన రైతులకు సంబంధిత వ్యవసాయ అధికారులతో పండ్ల తోటలకు సంబంధించి జిల్లా అధికారి జ్యోతితో మాట్లాడి పూర్తిస్థాయిలో పరిశీలించి నష్టపోయిన రైతులు అధైర్య పడ కుండా క్షేత్రస్థాయిలో పరిశీ లించి పంట నష్టపోయిన రైతులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాజనవేన సదయ్య నాయకులు మాదాసి సతీష్, తులా మనోహర్ రావు, బంగారు రమేష్, అల్లం దేవేందర్, పొట్యాల మొండయ్య, పులి ఇంద్రకరణ్ రెడ్డి, సబ్బని రాజ మల్లు, జిన్నా రామచంద్రారెడ్డి, జనగామ రవి, సోన్నాయి టెంకెం శివరామకృష్ణ, గోపగోని శ్రీకాం త్,ఎనగందుల రవి,పెంతల మల్లారెడ్డి, గోలి సుధాకర్, ఆషాడపు సురేష్ ,తాంద్ర సురేష్ ,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## హై కోర్టును, ప్రజలను మోసం చేస్తున్న రాజమల్లు పై చర్యలు తీసుకోవాలి

**- భూ కబ్జా కోరు రాజమల్లు పై త్వరలోనే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తా**

**- ముత్తారం ప్రెస్ క్లబ్ లో సీతంపేట మాజీ సర్పంచ్ పులిపాక నగేష్**

**సూర్య ముత్తారం**



హై కోర్టును, సీతంపేట గ్రామ ప్రజలను మోసం చేస్తున్న సీతంపేట గ్రామానికి చెందిన అన్నం రాజమల్లు అనే వ్యక్తి గతంలో తన సొంత వ్యవసాయ పట్టా భూమి దాదాపు పది ఎకరాలు ఉన్నదని, మంథని లో దాదాపు కోటి రూపాయల ఇల్లు అక్రమంగా మున్సిపల్ భూమిలో నిర్మించాడని, సీతంపేటలో తన ఇంటి ప్రక్కన ఉన్న ఎస్ఆర్ఎస్పీ భూమిని కూడా కబ్జా చేసిన రాజమల్లు తన వ్యవసాయ భూమి ప్రక్కన అనుకొని ఉన్న ప్రభుత్వ భూమి నద్దినాల భూమిని కూడా అక్రమంగా కబ్జా చేశాడని, అది గుర్తించిన గ్రామస్తులు, తనకంటే ముందు సర్పంచ్ గా చేసిన కూరాకుల కోమల సమ్మయ్య గ్రామంలో ప్రభుత్వ కార్యాలయాలను నిర్మించాలంటే భూమి లేదని, గ్రామంలో ప్రభుత్వ భూమి ఎక్కడ ఉన్నదో సర్వే చేయాలని అప్పటి తాహశీల్దార్ కు ఫిర్యాదు చేయగా స్పందించిన తాహశీల్దార్ సర్వేకు అనుమతి ఇవ్వడంతో సర్వే చేస్తే అన్నం రాజమల్లు భూమి దాదాపు నద్దినాల భూమిని 30 గుంటలు గుర్తించారని, దీంతో ఆ భూమిలో కేవలం పది గుంటలలో తాను సర్పంచ్ గా ఉన్నపుడు రెండు ఏండ్ల క్రితం గ్రామస్తుల సౌకర్యార్థం శ్మాశనవాటిక, డంపింగ్ యాడ్, పల్లె ప్రకృతి వనం నిర్మించామని నగేష్ తెలిపారు. మిగిత భూమి రాజమల్లు స్వాదినం చేసుకున్నాడని, అయినప్పటికి రాజమల్లు తన భూమిని సర్పంచ్, ఎంపీపీ కబ్జా చేశాడని తప్పుడు ఫిర్యాదు చేస్తూ హై కోర్టుకు పోయి 378/1 సర్వే నంబర్ పై స్టే తీసుకువచ్చాడని ఆ సర్వే నెంబర్ భూమికి మేము పోలేదని, తాము నద్ధినాల భూమిలోనే నిర్మించామని వారు తెలిపారు. తప్పుడు ఆరోపనలు చేస్తున్న భూ కబ్జా కోరు రాజమల్లు పై త్వరలోనే ఫిర్యాదు చేస్తామని తెలిపారు. సర్పంచ్ పులిపాక నగేష్ వెంట గ్రామస్తులు ఇండ్ల సదయ్య, రావుల రాజయ్య ఉన్నారు.

## విష ఆహారము (మేత) తిని గొర్రెల మృతి

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రానికి చెందిన పలువురి గొర్రెల కాపరుల గొర్రెలు బుధవారం విష ఆహారం (మేత) తిని మృతి చెందినట్లు కాపరులు తెలిపారు. కాల్వ శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన గొర్రెల కాపరులు అల్లంల కొమురయ్య, ఓజ్జే రాజయ్య, మండల చేరాలు కు చెందిన ఒక్కొక్కరి నాలుగు గొర్రెల చొప్పున మొత్తం 12 గొర్రెలు విష ఆహారము తిని మృతి చెందినట్లు వైద్యులు గండు సురేష్ తెలిపారు. మృతి చెందిన గొర్రెలను పోస్టుమార్టం చేయగా విషకరమైన మేత తిన్నట్లు గుర్తించామని వైద్యులు తెలిపారు. ఈ సందర్భంగా నష్టపోయిన గొర్రెల కాపరులకు ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలని శ్రీరాంపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు అల్లం దేవేందర్ ప్రభుత్వాన్ని కోరారు.

## అకాల వర్షానికి కూలిన ఇల్లు

**సూర్య ముత్తారం**

ముత్తారం మండలంలో మంగళవారం కురిసిన అకాల వర్షానికి కూలిపోయిన ఇల్లు. మంగళ వారం సాయంత్రం పెద్ద గాలితో కురిసిన అకాల వర్షానికి పోతారం గ్రామానికి చెందిన ఉప్పుల జగదీష్ కు చెందిన ఇల్లు కూలిపోయింది. నిరుపేద కుటుంబానికి చెందిన ఉప్పుల జగదీష్ ఇల్లు కూలిపోవడంతో వారి కుటుంబం నిరాశ్రయులు అయ్యారని ఉప్పుల జగదీష్ కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## పరామర్శ

**సూర్య ముత్తారం**



అనారోగ్యంతో బాధపడుతున్న శారదను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ. ముత్తారం మండలములోని అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన తోడేటి శశి కుమార్ భార్య శారద అనారోగ్యంతో కరీంనగర్ హాస్పిటల్లో ఆపరేషన్ జరగగా పరామర్శించి ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. వారి వెంట బైరి రాజు, సాదా దేవేందర్ వున్నారు.

## తనిఖీలలో జప్తు చేసిన నగదులో కోటి 86 లక్షలకు పైగా విడుదల

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

లోక్ సభ ఎన్నికల సందర్భంగా పకడ్బందీగా తనిఖీలు నిర్వహిస్తున్నారు అధికారులు. పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో నిర్వహించిన తనిఖీలలో ఇప్పటి వరకు కోటి 87 లక్షల 99 వేల 732 రూపాయలను జప్తు చేసి, సరైన ఆధారాలు పరిశీలించి గ్రీవెన్స్ కమిటీ కోటి 86 లక్షల 33 వేల 332 రూపాయలను విడుదల చేసినట్లు పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ బుధవారం తెలిపారు.రామగుండం అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 32 లక్షల 14 వేల 790 రూపాయలు, పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 18 లక్షల 35 వేల 910, చెన్నూరు అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 12 లక్షల 96 వేల 750 రూపాయలు, బెల్లంపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 57 లక్షల 40 వేల 722 , మంచిర్యాల అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 19 లక్షల 5 వేల 20 రూపాయలు సీజ్ చేయగా, ఆధారాలను పరిశీలించిన గ్రీవెన్స్ కమిటీ పూర్తి స్థాయిలో నగదును విడుదల చేయడం జరిగిందని అన్నారు. మంథని అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 11 లక్షల 17 వేల 330 రూపాయలు జప్తు చేయగా ఆధారాలను పరిశీలించి 10 లక్షల 50 వేల 930 రూపాయలు, ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 36 లక్షల 89 వేల 210 రూపాయల నగదు, 4 లక్షల 7 వేల 980 రూపాయల విలువ గల వస్తువులు జప్తు చేయగా ఆధారాలను పరిశీలించి 35 లక్షల 89 వేల 210 రూపాయల నగదు, 4 లక్షల 7 వేల 980 రూపాయల విలువ గల సామాగ్రిని పూర్తి స్థాయిలో విడుదల చేశామని అన్నారు. సరైన ఆధారాలు సమర్పించని కారణంగా లక్షా 66 వేల 400 రూపాయలు విడుదల చేయలేదని పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.

## నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



అకాల వర్షం వల్ల నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కాల్వ శ్రీరాంపూర్ జడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి కోరారు.కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని ఐకెపి, సొసైటీ కొనుగోలు కేంద్రాల్లో మంగళవారం రాత్రి కురిసిన అకాల వర్షం వడగళ్ల వానతో తడిసిపోయిన వరి ధాన్యాన్ని జడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షం వల్ల రైతుల ఆరుగాలం కష్టపడి పండించిన పంట అమ్ముకుందాం అనే సరికి అకాల వర్షం కురిసి మార్కెట్లోని ధాన్యం పూర్తిగా తడిసి పోయిందన్నారు. ప్రభుత్వం నష్టపోయిన రైతాంగాన్ని గుర్తించి నష్టపరిహారం చెల్లించాలని ఆయన కోరారు. జెడ్పిటిసి వెంట ఆడేపు రాజు, ఇబ్రహీం, కర్ణాకర్, కుమార్, రంజిత్ రెడ్డి,తదితరులు ఉన్నారు.

## అకాల వర్షం అన్నదాతకు తీవ్ర నష్టం

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



అకాల వర్షం అన్నదాతకు తీవ్ర నష్టం జరిగి కన్నీళ్లు మిగిల్చింది.కాల్వశ్రీ రాంపూర్ మండలంలో మంగళవారం రాత్రి ఈదురు గాలులతో కూడిన అకాల వర్షం వడగళ్ల వాన కురిసింది. కొనుగోలు కేంద్రాలలో ధాన్యం తడి సిపోగా, మామిడి కాయలు నేలరాలాయి. హార్వెస్టర్ చేయని వరి పొలాలు వడగళ్ల వానకు నేలకు ఒరిగాయి. భారీ వృక్షాలు రహదారిపై నేల కూలగా రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. విద్యుత్ పోల్స్ విరిగిపడగా విద్యుత్ కు అంతరాయం ఏర్పడింది. ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యం పంట అకాల వర్షానికి నీటిపాలు కావడంతో రైతన్నలు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. కొనుగోలు కేంద్రాలలో ధాన్యం తడిసి ముద్దవడంతో పాటు కుప్పల కిందికి నీరు చేరి నీటమునిగాయి.పలు గ్రామాలలోని కొనుగోలు కేంద్రాలలో తూకం వేసిన బస్తాలు తడవగా, వాన నీటికి వడ్లు కొట్టుకుపోయి రైతన్నలకు నష్టం వాటిల్లింది..అకాల వర్షానికి నష్టపోయిన తమను ప్రభుత్వం ఆదుకోవాలని రైతన్నలు కోరుతున్నారు.

## అకాల వర్షాల నుంచి వరి ధాన్యాన్నికాపాడుకోవాలి

**- పెద్దపల్లి జిల్లా సహకార అధికారి శ్రీమాల**

**సూర్య మంథని రూరల్**



ఆరుగాలం శ్రమించి పండించిన పంటను అకాల వర్షాల భారీ నుండి కాపాడుకోవాలని పెద్దపల్లి జిల్లా సహకార అధికారి శ్రీమాల అన్నారు. మంథని మండలం పరిధిలోని ఎక్లాస్ పూర్, గంగాపురి, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం పెద్దపల్లి జిల్లా సహకార అధికారి శ్రీమాల పరిశీలించి మాట్లాడారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తూకం వేసిన వరి ధాన్యం వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని నిర్వాహకులను ఆదేశించారు. అలాగే కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యం అకాల వర్షాలకు తడవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు రైతులను కూడా అప్రమత్తం చేయాలని సూచించారు. ధాన్యం తడవకుండా ఉండేందుకు గాను అవసరమైన టార్పాలిన్లు అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు రికార్డుల్లో నమోదు చేయడంతో పాటు ట్యాబ్ లో నమోదు త్వరితగతిన చేసి ధాన్యం డబ్బులు రైతుల ఖాతాల్లో జమ అయ్యేలా చూడాలని అన్నారు. అనంతరం మంథని సహకార సంఘాన్ని సందర్శించి సంఘం ద్వారా చేపడుతున్న వ్యాపారాల గురించి అడిగితెలుసుకున్నారు. భవిష్యత్ లో మంథని సహకార సంఘం ద్వారా మరిన్ని వ్యాపారాలు చేసేందుకు తగు చర్యలు చేపట్టాలని సూచించారు. డిసిఓ వెంట సహకార శాఖ సూపరింటెండెంట్ సువర్ణ, సంఘ సిబ్బంది ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో
# ఘనంగా మంత్రి పొన్నం ప్రభాకర్ పుట్టినరోజు వేడుకలు





**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మ దినోత్సవం సందర్భంగా నగరంలో కాంగ్రెస్ నాయకులు పలు కార్యక్రమాల నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు, ఎస్ ఆర్ ఆర్ కళాశాల వాకింగ్ అసోసియేషన్ అధ్యక్షులు చక్రధర్ రావు ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేయడం జరిగింది. నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇందిరా చౌక్ వద్ద ఏర్పాటుచేసిన కేక్ ను నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కట్ చేయడం జరిగింది. వావిలాలపల్లి గుండు హనుమాన్ ఆలయంలో కాంగ్రెస్ నాయకులు వీరదేవేందర్ పటేల్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేయడం జరిగింది. బస్టాండ్ ఎదురుగా గల సి.ఎస్.ఐ వెస్లీ చర్చిలో బొబ్బిలి విక్టర్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేయడం జరిగింది. హౌసింగ్ బోర్డు లోని వీరబ్రహ్మేంద్ర స్వామి వృద్ధాశ్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్రసత్య ప్రసన్న రెడ్డి ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేయడం జరిగింది. జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్ ఆధ్వర్యంలో బ్యాంకు కాలనీ లో పేద మహిళా విద్యార్థులకు పండ్లు మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది. హౌసింగ్ బోర్డ్ వీరబ్రహ్మేంద్ర వృద్ధాశ్రమంలో నగర కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు బోనాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కేకు కటింగ్ చేసి, పండ్లు, మజ్జిగ ప్యాకెట్లు, బ్రెడ్ లు పంపిణీ చేయడం జరిగింది. కరీంనగర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్య క్షులు అబ్దుల్ రహమాన్ ఆధ్వర్యంలో హౌసింగ్ బోర్డు వీరబ్రహ్మేంద్ర వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ చేయడం జరిగింది.కాంగ్రెస్ నాయకులు దీకొండ శేఖర్ ఆధ్వర్యంలో కిసాన్ నగర్ లోని గణపతి దేవాలయంలో పూజలు చేయడం జరిగిం ది.సిటీ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్ ఏ మోసి న్ భూమ్ రెడ్డి హాస్పిటల్ చౌరస్తా వద్ద మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది.పీసీసీ కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో రోగులకు అన్నదా నం చేయడం జరిగింది.నగర కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షులు హైమద్ అలీ ఆధ్వర్యంలో మదిన కాంప్లెక్స్ చౌరస్తా వద్ద మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది.జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి తాజ్ ఆధ్వర్యంలో కరీముల్లా షా దర్గాలో చాదర్ సమర్పించి ప్రార్థనలు చేయడం జరిగింది. పిసిసి అధికార ప్రతినిధి మేనేని రోహిత్ రావు ఆధ్వర్యంలో బైపాస్ రోడ్ లోని వాసవి మాత వృద్ధా శ్రమంలో అన్నదాన కార్యక్రమం చేయ డం జరిగింది.నగర కాంగ్రెస్ నాయకు లు దన్న సింగ్ ఆధ్వర్యంలో మార్వాడి మందిర్లో ప్రత్యేక ప్రార్థనలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయకు లు మాట్లాడుతూ... పొన్నం ప్రభాకర్ విద్యా ర్థి నాయకుడిగా రాజకీయ జీవితాన్ని ప్రారం భించి అంచలంచెలుగా ఎదుగుతూ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడుగా, మార్కు ఫెడ్ చైర్మన్గా, పార్లమెంటు సభ్యుడుగా, శాసనసభ్యు డిగా, రాష్ట్ర మంత్రి గా సేవలందిస్తున్న పొన్నం ప్రభాకర్ కి ఆ భగవంతుడు ఆయ రారోగ్యాలు ప్రసాదించాలని, ముందు మరిన్ని జన్మదినోత్సవాలు జరుపుకోవాలని కోరు కుంటున్నామని అన్నారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ నివాసానికి వెళ్లి పలువురు జన్మదిన శుభాకాంక్షలు తెలిపినారు నాయకులు కోడూరు సత్యనారాయణ గౌడ్, ఆరెపల్లి మోహన్, టి .సంతోష్ కుమార్, ఆకార భాస్కర్ రెడ్డి, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, పులి ఆంజనేయులు గౌడ్, సిరాజు హుస్సేన్, సమద్ నవాబ్, చర్ల పద్మ,కర్ర రాజశేఖర్ ,గడ్డం విలాస్ రెడ్డి, కంకణాల అనిల్ కుమార్ గుప్తా,కుం బాల రాజ్కుమార్, ములుగు ప్రకాష్, మాదాసు శ్రీనివాస్, లతా ,స్వప్నశ్రీ, పరదాల లింగమూర్తి ,ఆసిఫ్, వెన్న రజిత, సిరిపురం నాగప్రసాద్, గంధ కల్పన, హాజీ, నూనె గోపాల్ రెడ్డి, కలీం, లైక్ ,కలీం, సలీముద్దీన్, పోరండ్ల రమేష్, గంగుల దిలీ ప్, చింతల కిషన్, నాగుల సతీష్ ,మేకల నరసయ్య, మూల జైపాల్, ములకల కవిత, పాల్గొన్నారు.



# ఘనంగా మాజీ మంత్రి,ఎంఎల్ఏ గంగుల కమలాకర్ జన్మదిన వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

మాజీ శాసనసభ్యులు గంగుల కమలాకర్ జన్మదిన వేడుకలు నగరంలో ఘనంగా కొనసాగాయి.తెలంగాణ చౌక్ లో నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చల్ల హరి శంకర్ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు.వేడుకలకు కరీంనగర్ మేయర్ సునీల్ రావు ముఖ్య అతిథిగా హాజరై బిఆర్ఎస్ శ్రేణులతో కలిసి భారీ కేకును కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ప్రజాసేవే పరమావధిగా ఎమ్మెల్యే గంగుల ముందుకు సాగుతున్నారన్నారు. నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చల్ల హరిశంకర్ గారు మాట్లాడుతూ ఎమ్మెల్యేగా మంత్రిగా కరీంనగరాన్ని హైదరాబాద్



తర్వాత రెండవ నగరంగా తీర్చిదిద్దిన ఘనత కూడా గంగుల కమలాకర్ దేనన్నారు. రాబోయే రోజుల్లో గంగుల మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షించడంతో పాటు నిండు నూరేళుఆయురారోగ్యా లతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని భగవంతుని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కార్పొరేట్ లు, కో ఆప్షన్ సభ్యులు, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్ బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ నగర యూత్ అధ్యక్షుడు కూల్ దీప్ ప్రధాన కార్యదర్శి బోనకుర్తి సాయి కృష్ణ బి ఆర్ ఎస్ పార్టీ మైనార్టీ నగర యూత్ అధ్యక్షులు చౌకత్ అలీ ప్రధాన కార్యదర్శి వాజిద్ కరీంనగర్ నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి గంగాధర చందు, కరీంనగర్ నియోజకవర్గ మైనార్టీ యూత్ అధ్యక్షులు నవాజ్ మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ జన్మదిన వేడుకలు

**సూర్య - మానకొండూర్**

మానకొండూరు మండలలోని పచ్చునూర్, అన్నారం,దేవంపల్లి, కేంద్రంలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షుడు నందగిరి రవీంద్ర చారి మండల నాయకులతో కలిసి పల్లె మీద కేక్ కోసం శుభాకాంక్షలు తెలి యజేశారు. పండు, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడుతున్న సమయంలో పార్లమెంట్లో ఆంధ్ర నాయకులు పొ న్నం ప్రభాకర్ పై పెప్పర్ స్ప్రే తన ముఖంపై కొట్టి నప్పటికీ తన ప్రాణాలు సైతం లెక్కచేయకుండా



తెలంగాణ వాదాన్ని తెలంగాణ ప్రజల తరఫున పార్లమెంటులో వినిపించి తెలంగాణ సాధన కోసం కృషిచేసిన టైగర్ పొన్నం ప్రభాకర్ అని కొనియాడారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో పేద ప్రజల అభ్యున్నతికి మంత్రి పొన్నం ప్రభాకర్ కృషి చేస్తున్నారని తెలిపారు.పొన్నం ప్రభాకర్ గౌడ్ రానున్న రోజుల్లో అత్యున్నత పదవులతో పాటు నిండు నూరేళ్లు ఆయురా రోగ్యాలతో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని వారు ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ వేడుకల్లో జిల్లా నాయకులు గసికం టి సంపత్, రేమిడి శ్రీనివాస్ రెడ్డి, కొత్తకొండ శంకర్ ,రామిడి తిరుప తి,మహమ్మద్ ఇర్ఫాన్,జడల రమేష్, బండి మల్లేశం,రామిడి తిరుమల్ రెడ్డి, వరహాల చారి, కనకం అశోక్, రొంటేల లక్ష్మారెడ్డి,బండి నరేష్, తాజుద్దీన్, పోత్తూరు హరీష్, నాగిరెడ్డి, గాడిచర్ల కొమరయ్య,కనుకుంట్ల రాములు, రేణికుంట బాబు తదితరులు పాల్గొన్నారు.

## నర్సరీలో ఓపెన్ బాత్రూంలు నిర్మాణం చేయాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3 డివిజన్ లోని నర్సరీలో ఓపెన్ బా త్రూంల ఓను యా జ మాన్యం నిర్మాణం చేయాలని సింగరేణి కాల ఓరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న జిఎం కు వినతిపత్రం అందజేశారు. సుమారు 40 మంది మహిళా కార్మికులు ఈ యొక్క నరసరిలో పనిచేస్తున్నారని, కొన్ని సంవత్సరాలుగా కానీ కనీస వసతి విషయములో సంబంధిత అధికారులకు పలుదపాలు వారి దృష్టికి తీసుకెళ్లినప్పటికీ పరిష్కారం దొరకలేదని అన్నారు. చివరిగా ఇట్టి విషయం సంఘం ద్వారా రాతపూర్వకంగా జిఎం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. దీనిని పరిశీలించి వెంటనే ఈ కార్మికులకు తగు న్యాయం చేయాలని ఈ సందర్భంగా కోరారు.

## వేసవి శిక్షణ శిబిరాలతో
## క్రీడా నైపుణ్యాన్ని పెంచుకోవాలి: కళ్యాణి సింగ్

**సూర్య, హుజురాబాద్**



పిల్లలు వేసవి క్రీడా శిక్షణ శిబిరాలతో తమలో ఉన్న క్రీడా నైపుణ్యాన్ని పెంచుకోవాలని తెలంగాణ హాకీ అసోసియేషన్ కోశాధికారి, ఇండియా మహిళ హాకీ సలహాదారు కళ్యాణి సింగ్ అన్నారు. బుధవారం హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో హాకీ వేసవి శిక్షణ శిబిరాన్ని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా వారు తీసుకుంటున్న కోచింగ్ ను పరిశీలించారు. పండ్లు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ క్రీడలు బాలబాలికలకు అన్ని విధాల ఉపయోగపడతాయని అన్నారు. శారీరక, మానసిక వికాసానికి తోడ్పడతాయని, ప్రతి ఒక్కరు తమకు నచ్చిన క్రీడల్లో శిక్షణ పొంది నైపుణ్యాన్ని పెంచుకోవాలని అన్నారు. జిల్లాలో హాకీ పట్ల పిల్లల్లో ఆసక్తి పెరగడం సంతోషకరమని అన్నారు. ఎంతో మంది హాకీ క్రీడాకారులు జిల్లాకు పేరు తెచ్చారని, మీరు కూడా మంచి శిక్షణ పొంది రాబోయే కాలంలో పేరు తేవాలని సూచించారు. అనంతరం హాకీ క్లబ్ జిల్లా ఉపాధ్యక్షులు బండ శ్రీనివాస్ మాట్లాడుతూ నెల రోజుల పాటు జరిగే శిక్షణ శిబిరంలో పిల్లలు అన్ని మెలకువలు నేర్చుకోవాలని అన్నారు. హుజురాబాద్ హాకీ క్లబ్ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్ మాట్లాడుతూ పిల్లల్లో హాకీ పట్ల ఉన్న ఆసక్తిని గమనించి వారిలో నైపుణ్యత పెంచడానికి వేసవి శిక్షణ శిబిరం ప్రతి ఏడాది నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శిక్షణ శిబిరం ద్వారా హాకీ క్రీడను నేర్చుకొని జిల్లాకు, రాష్ట్రానికి పేరు తేవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా హాకీ కోచింగ్ తీసుకుంటున్న క్రీడాకారులకు టీ షర్ట్ లను, ప్రతి రోజు పండ్లను ఇస్తున్న సామాజిక కార్యకర్త వర్ధినేని రవీందర్ రావు ను అందరూ అభినందించారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త వర్ధినేని రవీందర్ రావు, హుజురాబాద్ హాకీ క్లబ్ ఉపాధ్యక్షులు బూసారపు శంకర్, ప్రధాన కార్యదర్శి కౌన్సిలర్ గనిశెట్టి ఉమామహేశ్వర్, రమేష్, కోచ్ టి. శ్రీనివాస్, వినయ్, వంశీ, బన్నీ, రాజ్ కుమార్, రోహన్, బత్తుల సమ్మయ్య, మైకేల్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు

**సూర్య -చిగురుమామిడి..**



రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలను మండల వ్యాప్తంగా బుధ వారం ఘనంగా నిర్వహించారు. ఇందుర్తి గ్రామంలో మంత్రి జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఉపాధి హామీ కూలీలు పనిచేసే ప్రదేశాల వద్దకు వెళ్లి మజ్జిగ ప్యాకెట్లతో పాటు పండ్లు పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గాదె రఘునాథరెడ్డి మంత్రి పున్నం ప్రభాకర్ ను కరీంనగర్ లో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన పలు సమస్యలపై మంత్రికి వినతిపత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రజలకు మరిన్ని సేవలు చేయాలని, రాబోయే రోజులలో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మంత్రి అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రక్రియలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర ప్రధానం

## - కలెక్టర్ అనురాగ్ జయంతి

**సూర్య రాజన్న సిరిసిల్ల**



ఎన్నికల ప్రక్రియలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర ప్రధానమని కలెక్టర్ అనురాగ్ జయంతి పేర్కొన్నారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బుధవారం మైక్రో అబ్జర్వర్ల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించగా, కలెక్టర్ అనురాగ్ జయంతి హాజరై మాట్లాడారు. మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ కు ముందురోజు, పోలింగ్ రోజు పోలింగ్ కేంద్రాన్ని నిశితంగా పరిశీలించి, ఎన్నికలు జరిగిన తీరును పర్యవేక్షించి, అట్టి నివేదికను ఎన్నికల సాధారణ పరిశీలకులకు సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు.మైక్రో అబ్జర్వర్లకు కేటాయించిన పోలింగ్ కేంద్రంలోని పోలింగ్ సరళినీ, ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలించాలని, వారి విధులను పటిష్టంగా నిర్వహిస్తునే పోలింగ్ టీంల తో స్నేహపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు.పోలింగ్ ప్రక్రియ సజావు గా సాగుతోందా లేదా, ఎక్కడైనా ఏమైనా సమస్యలు ఉన్నాయా, ఎన్నికల నియమావళి అమలు, తదితర విషయాలను సూక్ష్మంగా పరిశీలించాలని ఆదేశించారు. ఎవరైనా నిబంధనలను అతిక్రమిస్తే సాధారణ పరిశీలకుల దృష్టికి వెంటనే తీసుకురావాలన్నారు.పోలింగ్ కేంద్రాల్లో కనీస సౌకర్యాలు, మాక్ పోలింగ్ ఇతర అంశాలను పరిశీలించాలని వివరించారు.సమావేశంలో అదనపు కలెక్టర్, సిరిసిల్ల ఏఆర్ఓ పూజారి గౌతమి, వేములవాడ ఆర్డీవో, ఏఆర్ఓ రాజేశ్వర్, సీపీఓ శ్రీనివాసాచారి, కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రీకాంత్, లీడ్ బ్యాంక్ మేనేజర్ మల్లిఖార్జున రావు, మైక్రో అబ్జర్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# అరణ్య భూమి హాంపాటు

### చెట్లను నరికి సదను చేస్తున్న తండావాసులు

### సోద్యం చూస్తున్న అటవీశాఖ అధికారులు

**సూర్య చందుర్తి 01**



చందుర్తి మండలం లోని సనుగుల సమీప గ్రామమైన జలపతి తండా అడవి ప్రాంతంలో గల నీలగిరి చెట్లు ఉన్న భూమిని అదే తండాకు చెందిన కొందరు చెట్లను నరికి భూమిని చదును చేసి కబ్జా చేయాలని ఆలోచనతో తమకు వీలైన సమయంలో నీలగిరి చెట్లను నరికి వేశారని గ్రామస్తులు ఆరోపించారు ఇట్టి సమాచారాన్ని తెలుసుకున్న ఓ అటవీశాఖ అధికారి అటువైపు వెళ్లి తన పరిధి కాకున్న చెట్లను నరకవద్దని ఇది అడవి ప్రాంతమని ఇటువైపు వస్తే చర్యలు తీసుకుంటామని కబ్జాదారులతో అనడంతో వారు ఎదురుదాడికి తిరిగారని ఇక్కడికి వస్తే ఇదే భూమిలో పాతి పెడతావని బెదిరించారని ఇట్టి విషయం అటవీ శాఖ పై అధికారులకు తెలిపిన పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు చెట్లను పెంచి పర్యావరణాన్ని కాపాడే బాధ్యత ప్రజలందరిపై ఉందని ప్రభుత్వం చెప్పినప్పటికీ దర్జాగా చెట్లను నరికి భూకబ్జాకు పాల్పడితే అటవీశాఖ అధికారులు స్పందించక చోద్యం చూస్తున్నారని పలువురు నాయకులు ఆరోపిస్తున్నారు అటవీ శాఖ అధికారులు ఇదే తీరును అవలంబిస్తే అనేక ఎకరాల భూమి కబ్జా కాపాడుతుందని మండల ప్రజలు అంటున్నారు ఇట్టి విషయంపై వివరణకు అటవీ శాఖ అధికారుల నుండి స్పందన లేకుండా పోయింది

# కొనుగోళ్లు వేగంగా పూర్తి చేయాలి

## - పౌర సరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్

**సూర్య తంగళ్లపల్లి**



తంగల్లపల్లి మండలం అంకిరెడ్డిపల్లి, నేరెళ్లలోని కొనుగోలు కేంద్రాలను పౌర సరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్ బుధవారం పరిశీలించారు. ముందుగా కొనుగోలు కేంద్రంలో ఏర్పాట్లు పరిశీలించి, నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. అంకిరెడ్డిపల్లి కొనుగోలు కేంద్రంలో ధాన్యం విక్రయించి డబ్బులు పొందిన రైతుతో కొనుగోలు కేంద్రం నిర్వాహకుడి ద్వారా కమిషనర్ ఫోన్ చేయించి స్వయంగా మాట్లాడారు. డబ్బులు ఎన్ని రోజుల్లో బ్యాంకు ఖాతాల్లో పడ్డాయని, ఏమైనా ఇబ్బందులు ఎదురు అయ్యాయా అడిగి తెలుసుకోగా, ఎలాంటి ఇబ్బందులు కాలేదని సదరు రైతు కమిషనర్ దృష్టికి తీసుకెళ్ళారు. అనంతరం ధాన్యం సేకరణ రిజిస్టర్లు పరిశీలించి కమిషనర్ మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. అకాల వర్షాలతో రైతులు ఇబ్బంది పడుతున్నారని వివరించారు. అకాల వర్షాలతో తడిసిన ధాన్యం కొనుగోలు చేస్తామని భరోసా ఇచ్చారు. రైతులు తమ ధాన్యం కింద, దానిపైన టార్పాలిన్ పెట్టాలని సూచించారు కొనుగోలు చేసిన ధాన్యం వెంట వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని, లారీల సంఖ్య పెంచాలని, ఈ మేరకు ఏర్పాటు చేయాలని సూచించారు. ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ఆన్లైన్లో ట్యాబ్ ఎంట్రీ చేయాలని, రైతుల బ్యాంకు ఖాతాల్లో డబ్బులు వెంట వెంటనే పడేలా చూడాలని కమిషనర్ పేర్కొన్నారు. ఇక్కడ అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి జితేందర్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల మేనేజర్ జితేంద్ర ప్రసాద్, డీఆర్డీఓ శేషాద్రి, అదనపు డీఆర్డీఓ శ్రీనివాస్, ఏపీఓ పాపారావు తదితరులు పాల్గొన్నారు.

# చిరుత దాడిలో లేగదూడ మృతి

## - భయాందోళనలో రైతులు

**సూర్య కోనరావుపేట**



చిరుత దాడిలో లేగ దూడ మృతి చెందిన సంఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో బుధవారం జరిగింది.గ్రామానికి చెందిన మల్లవేని శ్రీనివాస్ గ్రామ శివారులోని వెంకటేశ్వర్ల గుట్ట సమీపంలోని తన పొలం వద్ద ఎప్పటిలాగే తణ ఆవును, దూడను కట్టేశాడు. బుధవారం ఉదయం పాలు పితికేందుకు వెళ్లగా లేగ దూడ మృతి చెంది ఉంది. దీంతో అటవీ సమీపంలో రైతులు తమ పొలాలకు వెళ్లేందుకు భయాందోళనకు గురవుతున్నారు. విషయాన్ని ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించగా ఎఫ్ ఆర్వో శ్రీనివాస్, ఎఫ్ఎస్ఓ బాపురాజు, సిబ్బంది సంఘటన స్థలాన్ని పరిశీలించారు. చిరుత దాడి వల్లే మృతి చెందిందని నిర్ధారించారు. అనంతరం పశు వైద్యుడు పంచనామ చేసి దూడ కళేబరాన్ని ఖననం చేశారు. బాధిత రైతుకు సుమారు రూ.40 వేల వరకు నష్టం జరిగిందని ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకున్నాడు. చిరుత సంచారంతో రైతులు పొలాలకు వెళ్లడానికి భయాందోళనకు గురవుతున్నారు. రాత్రి వేళల్లో ఎవరు అటవీ ప్రాంతంలోకి వెళ్ళవద్దని పై పొలాలకు వెళ్లేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని అటవీ శాఖ అధికారులు సూచించారు.

## పాత్రికేయునీ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణానికి చెందిన పాత్రికేయుడు బొమ్మకంటి నాగరాజు తండ్రి బొమ్మకంటి శంకరయ్య వడ దెబ్బ తో మరణించగా,వారి కుటుంబ సభ్యులను జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్,మాజీ మార్క్ ఫెడ్ చైర్మన్ లోక బాపు రెడ్డి పరామర్శించారు. వీరి వెంట రాయికల్ జెడ్పిటిసి అశ్విని జాదవ్,మున్సిపల్ వైస్ చైర్మన్ గండ్ర రమాదేవి అచ్యుత రావు,కౌన్సిలర్ లు శ్రీదర్ రెడ్డి,మహేందర్, నాయకులు సాయి,కిరణ్,సూర్య,తదితరులు ఉన్నారు.

## అధికారినికి అభినందనలు తెలియజేసిన సిబ్బంది

**సూర్య రాజన్న సిరిసిల్ల**



సీనియర్ సివిల్ జడ్జ్, సెక్రటరీ డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అథారిటీ రాజన్న సిరిసిల్ల రాధిక జైస్వాల్ జిల్లాకు బదిలీపై వచ్చిన సందర్భంలో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, మహిళా సాధికారికత కేంద్రం కోఆర్డినేటర్ రోజా, లీగల్ కం ప్రొబేషన్ ఆఫీసర్ విజయలక్ష్మి, సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందించి అభినందనలు తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా మహిళలపై జరుగుతున్న వేధింపులు లైంగిక వేధింపుల బాధితులకు పునరావాసం ఆర్థిక సదుపాయాలు వయోవృద్ధుల ఆశ్రమంలో ఆవాసితుల సంక్షేమం, దివ్యాంగులు వయోవృద్ధులకు లీగల్ సహాయం గురించి అడిగి తెలుసుకున్నారు...అలాగే సఖి బాధితులకి డొమెస్టిక్ ఇన్సిడెంట్ రిపోర్ట్ డిఐఆర్ ఫైలింగ్, కౌన్సిలింగ్ గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.జిల్లాలో మంచి వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నారని అభినందించారు. మంచి ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి ఫలాలను సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి అందించేందుకు రాజన్న సిరిసిల్ల జిల్లా ముందు వరుసలో ఉన్నారని మరింత ప్రగతి పథంలో తీసుకెళ్లాలని సూచించారు.

## ఘనంగా మంత్రి పొన్నం జన్మదిన వేడుకలు

**సూర్య బోయినపల్లి**



బోయినపల్లి మండల కేంద్రంలో బుధవారం రోజు మండల కాంగ్రె స్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర రవా ణా శాఖ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## బీరప్ప కామరాతి జాతర కళ్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య బోయినపల్లి**



బోయినిపల్లి మండల కేంద్రం లో జరు గుతున్న బీరప్ప, కామ రాతి జాతర కళ్యాణ మహోత్సవ కార్య క్రమంలో బుధవారం పాల్గొన్న చొప్ప దండి నియోజకవర్గ శాసనసభ్యులు మేడిపల్లి సత్యం . ఆయన వెంట మండల కాంగ్రెస్ పార్టీ నాయకు లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సువిన్

**సూర్య బోయినపల్లి**



రవాణా శాఖ బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన సందర్భంగా బుధవారం బోయినపల్లి మండల కాంగ్రెస్ నాయకులు సువిన్ యాదవ్ మంత్రి కి జన్మదిన శుభాకాం క్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆశీస్సులతో పొన్నం ప్రభాకర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు.

# అక్రమ నిర్మాణంపై ఈఓ చర్యలు శూన్యం

- జిపి భవనం పక్కనే అక్రమ కట్టడం - అయిన నోరు మెదపని అధికారులు
- తూతూ మంత్రంగా నోటీసులు - ఆమ్యామ్యాలు పుచ్చుకున్నారని కొందరి అనుమానం
- చర్యలు లేకపోతే రాబోయే రోజుల్లో నష్టాలు - భవిష్యత్ లో పుట్టగొడుగుల్లా వెలువనున్న అక్రమ కట్టడాలు

**సూర్య ముస్తాబాద్**

మండల కేంద్రంలో అక్రమ కట్టడాలు చేసే వారికి హద్దు అదుపు లేకుండా పోయింది. ఇష్టానుసారంగా నిర్మాణాలు చేపడుతూ వారి వక్ర చేష్టలను మండల ప్రజల కళ్ళకు కట్టేలా చూపిస్తున్నారు.ఇటీవలే ఓ నిర్మాణమే ఇందుకు నిదర్శనం.మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయం పక్కనే దుబ్బాక రోడ్డుని ఆనుకొని ఓ నిర్మాణం జరుగుతుంది.ఈ నిర్మాణం పూర్తిగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా సాగుతుంది.కొన్ని నెలల క్రితం ఈఓగా ఇంచార్జ్ బాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్ ఈ నిర్మాణానికి అనుమతులు ఇచ్చాడు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇట్టి నిర్మాణానికి అనుమతులు



ఇచ్చినట్టే ఇచ్చి ఈఓ శ్రీనివాస్ కనుసన్నల్లోనే ఈ ఇష్టానుసార అక్రమ కట్టడానికి పాల్పడుతున్నారని మండల ప్రజలు మండి పడుతున్నారు.వివిధ దిన పత్రికల్లో ఈ నిర్మాణం పై వరుస కథనాలు వచ్చినప్పటికీ కూడా అట్టి నిర్మాణం ఆగకపోవడం వలన ఇంటి యజమానులపై, అధికారులపై పలు అనుమానాలు,విమర్శలు వచ్చిపడుతున్నాయి.ఇటీవలే ఈఓగా తిరిగి బాధ్యతలు చేపట్టిన రాజు కి ఎన్నిసార్లు ఈ కట్టడంపై ఫిర్యాదు చేసిన కూడా అతను మౌనం వహించడం వెనుక ఉన్న అంతర్యమేమిటో అని ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఆమ్యామ్యాలుఅంది ఉంటే తప్ప అధికారులు ఇలా వ్యవహరించరని ప్రజలు కోడై కూస్తున్నారు.ఈ నిర్మాణంపై చర్యలు కఠినం చేయకపోతే భవిష్యత్లో ఇలాంటి నిర్మాణాలు ఎన్నో పుట్టుకొస్తాయని ప్రధాన చౌరస్తాల వద్ద బహిరంగంగా చర్చించుకుంటున్నారు.ఈ అక్రమ కట్టడంపై వెంటనే ఉన్నతాధికారులు చర్యలు తీసుకోని,బాధ్యులపై కఠినంగా వ్యవహరించాలని కోరుతున్నారు.

## వాహన తనిఖీల్లో సరైన ఆధారాలు లేని నగదు స్వాధీనం

- కరీంనగర్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ జె. సరిలాల్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా, ఎన్నికల కోడ్ వెలువడినందున అక్రమ డబ్బు, మద్యం సరఫరా అరికట్టేందుకు కరీంనగర్ వన్ టౌన్ పోలీ స్ స్టేషన్ పరిధిలోని రాజీవ్ చౌక్ వద్ద నిర్వహించిన వాహన తనిఖీల్లో కరీంనగర్ తిలక్ రోడ్ కి చెందిన పెద్ది రాధాకృష్ణ (50) నుండి సరైన ఆధారాలులేని (2,09,600 /-) రెండు లక్షల తొమ్మిది వేల ఆరు వందల రూపాయలను పట్టుకుని స్వాధీన పరచుకున్నామని కరీంనగర్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ సరిలాల్ ఒక ప్రకటనలో తెలిపారు. పట్టుబడిన డబ్బును తదు పరి ప్రక్రియకు సంబంధిత అధికారుల వద్దకు తరలించామని తెలిపారు.

## పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ గడువు

- 10వ తేదీ వరకు పెంపు
- రిటర్నింగ్ అధికారి పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకు నేందుకు ఎన్నికల కమిషన్ మరో రెండు రోజుల గడువు పెంచిందని జిల్లా కలెక్టర్, ఎన్నికల రిటర్నింగ్ అధికారి పమేలా సత్పతి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 8 వ తేదీ వరకు మొదట గడువు ఉండగా, మే 10 వరకు రెండు రోజుల పాటు ఎన్నికల కమిషన్ అవకాశం కల్పించిందని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ఎన్నికల విధులు నిర్వర్తించే ఉద్యోగులు అందరూ వినియోగించుకోవాలని సూచించారు. కరీంనగర్ లోని సెయింట్ ఆల్ఫోన్స్ స్కూల్లో ఏర్పాటు చేసిన ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకో వాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## సమగ్ర ప్రాథమిక ఆరోగ్య సేవలపై శిక్షణ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో బుధవారం జిల్లాలోని ప్రాథమిక, పట్టణ ఆరోగ్య కేంద్రాల, ఆయుష్మాన్ ఆరోగ్య మంది ర్ యొక్క వైద్యాధికారులకు సమగ్ర ప్రాథమిక ఆరోగ్య సేవల పై శిక్షణ ఇవ్వడం జరిగింది. పాలియేటివ్ కేర్, ఎల్డర్లీ కేర్, మానసిక ఆరోగ్యం, చెవి, ముక్కు గొంతు ఆరోగ్యం పైన ఇవ్వడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమము జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. సుజాత ఆధ్వర్యంలో జరిగింది. శిక్షకులుగా డా. చిన్ని కృష్ణ, డా. పృథ్వీ రెడ్డి, డా. సందీప్, డా. సన జవేరి యా, డా. శిల్పా రెడ్డి, డి.పి.ఓ., తులసి రవీందర్ నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమము యొక్క ముఖ్య ఉద్దేశ్యం జిల్లాలో వివిధ వ్యాధులతో అవసాన దశలో ఉన్న రోగులను గుర్తించి, జిల్లాలోని పాలియేటివ్ కేర్ కేంద్రానికి పంపించి అవసరమైన చికిత్స అందించాలి లేదా ఇంటి వద్ద కూడా ఆరోగ్య సేవలను అందించడానికి, ఆలన సిబ్బంది తో కూడిన, మొబైల్ వ్యాన్ ద్వారా ఆరోగ్య సేవలు అందించడం జరుగుతుంది. అదే విధంగా మానసిక వ్యాధితో బాధపడుతున్న వారిని గుర్తించి, ప్రాథమిక దశలోనే వ్యాధిని మందులతో నయం చేయవచ్చు. మానసిక వ్యాధి తీవ్రముగా ఉన్నవారిని గుర్తించి, జిల్లా కేంద్రములోని మానసిక వైద్యుని పంపించగలరు. ప్రసవ అనంతర మానసిక ఆరోగ్య సమస్యల గురించి అవగాహన కొరకు టెలిమానస్ టోల్ ఫ్రీ నెం. 14416 ను సంప్రదించ వచ్చు. అదేవిధంగా చెవి, ముక్కు, గొంతు, కంటి సమస్యలు నోటి సమ స్యలు వారిని గుర్తించి, చికిత్స అందించడం లేదా జిల్లా ప్రధాన ఆసుపత్రికి రెఫర్ చేయడం జరుగుతుంది. ఈ శిక్షణ కార్యకామములో జిల్లాలోని ప్రాథమిక, పట్టణ ఆరోగ్య కేంద్రాల యొక్క వైద్యాధికారులు పాల్గొన్నారు.



## స్ట్రాంగ్ రూంలో భద్రపరిచిన సింబల్ లోడింగ్ యూనిట్లు

- జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

భారత ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల ప్రకారం సింబల్ లోడింగ్ యూనిట్లను సీల్ చేసి స్ట్రాంగ్ రూమ్ లో భద్రపర్చామని, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పారదర్శకంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని స్ట్రాంగ్ రూమ్ లో పెద్దపల్లి, రామగుండం, మంథని మూడు నియోజకవర్గాలకు చెందిన సింబల్ లోడింగ్ యూనిట్లతో పాటు, రిజర్వ్ యూనిట్ లను వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో భద్రపరిచారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ వివి ప్యాట్లలో అభ్యర్థుల చిహ్నాలను లోడ్ చేయడానికి ఉపయోగించే పరికరాలను సింబల్ లోడింగ్ యూనిట్లు అంటారని, సింబల్ లోడింగ్ యూనిట్ లను ఫలితాలు ప్రకటించిన తర్వాత కనీసం 45 రోజుల పాటు స్ట్రాంగ్ రూంలో ఉంచబడతాయని కలెక్టర్ పేర్కొన్నారు.అనంతరం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో సింబల్ లోడింగ్ యూనిట్ లను సీల్ చేసి స్ట్రాంగ్ రూమ్ లో భద్రపరిచి సంబంధితవివరాలను రిజిస్టర్లలో నమోదు చేసి అందరి సంతకాలు తీసుకున్నారు.



ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్, ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్ ప్రవీణ్, తహసిల్దార్ లు,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత ఇంజనీర్ లు, ఈ.డి.ఎం. కవిత, అధికారులు, పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రక్రియలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకం కీలకం...

- కలెక్టర్ అనురాగ్ జయంతి

**సూర్య సిరిసిల్ల టౌన్ 01**

ఎన్నికల ప్రక్రియలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర ప్రధానమని కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బుధవారం మైక్రో అబ్జర్వర్ల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించగా,కలెక్టర్ అనురాగ్ జయంతి హాజరైనారు. వారు మాట్లాడుతూ మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ కు ముందురోజు,పోలింగ్ రోజు పోలింగ్ కేంద్రాన్ని నిశితంగా పరిశీలించి, ఎన్నికలు జరిగిన తీరును పర్యవేక్షించి,అట్టి నివేదికను ఎన్నికల సాధారణ పరిశీలకులకు సమర్పించాల్సి ఉంటుందని అన్నారు. మైక్రో



అబ్జర్వర్లకు కేటాయించిన పోలింగ్ కేంద్రంలోని పోలింగ్ సరళిని,ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలించాలని, వారి విధులను పటిష్టంగా నిర్వహిస్తునే పోలింగ్ టీంలతో స్నేహపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు.పోలింగ్ ప్రక్రియ సజావుగా సాగుతోందా,ఎక్కడైనా ఏమైనా సమస్యలు ఉన్నాయా,ఎన్నికల నియమావళి అమలు తదితర విషయాలను సూక్ష్మంగా పరిశీలించాలని ఆదేశించారు.ఎవరైనా నిబంధనలను అతిక్రమిస్తే సాధారణ పరిశీలకుల దృష్టికి వెంటనే తీసుకురావాలన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్,సిరిసిల్ల ఏఆర్ఓ పూజారి గౌతమి, వేములవాడ ఆర్డీవో,ఏఆర్ఓ రాజేశ్వర్,సీపీఓ శ్రీనివాసాచారి,కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రీకాంత్,లీడ్ బ్యాంక్ మేనేజర్ మల్లిఖార్జున రావు,మైక్రో అబ్జర్వర్లు,తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన సివిల్ సప్లై కమిషనర్ డిఎస్ చౌహాన్

**సూర్య మల్యాల**

మల్యాల మండలంలోని రామన్నపేట గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సివిల్ సప్లై కమిషనర్ డిఎస్ చౌహాన్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులు ఆందోళన చెందవద్దని అన్నారు. ఆయన వెంట అడిషనల్ కలెక్టర్ రాంబాబు డి ఆర్ డి ఓ సంపత్ రావు డిఎస్ఓ వెంకటేశ్వరరావు ఏపిఎం రాజయ్య తదితరులు పాల్గొన్నారు



# స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ సెంటర్ ల ఏర్పాట్లు చేయాలి

## -పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**సూర్య, సెంటినరీ కాలనీ**

లోక్ సభ ఎన్నికల పోలింగ్ నమోదైన ఈవిఎం యంత్రాల తరలింపుకు స్ట్రాంగ్ రూమ్ లను సిద్ధం చేయాలని, అలాగే కౌంటింగ్ కోసం ఏర్పాట్లు చేయాలని పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులకు తెలిపారు. బుధవారం పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ రామగిరి మండలంలోని సెంటినరీ కాలనీ లో ఉన్న జేఎన్టీయూ మంథని కళాశాలను అదనపు కలెక్టర్ లు జే.అరుణశ్రీ, జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్, జగిత్యాల అదనపు కలెక్టర్ దివాకర లతో కలిసి పరిశీలించి స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ధర్మపురి, పెద్దపల్లి, రామగుండం, మంథని అసెంబ్లీ సెగ్మెంట్ల కౌంటింగ్ ప్రక్రియ జేఎన్టీయూ రామగిరి కళాశాలలో జరుగుతుందని అన్నారు. ఈ నెల 13న పోలింగ్ ముగిసిన తర్వాత పోలైన ఈవీఎం యంత్రాలు రిసెప్షన్ కేంద్రాల నుంచి నేరుగా జేఎన్టీయూ కళాశాలలోని స్ట్రాంగ్ రూమ్ లకు చేరుకుంటాయని అన్నారు. జేఎన్టీయూ కళాశాలలోని నాలుగు అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించిన స్ట్రాంగ్ రూమ్ లను పరిశీలించిన కలెక్టర్, అక్కడ చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఎన్నికల పోలింగ్ ముగిసిన తర్వాత రిసెప్షన్ కేంద్రాల నుంచి కౌంటింగ్ కేంద్రం వద్దకు అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ లకు ఈవీఎం యంత్రాలను పటిష్ట బందోబస్తుతో తీసుకొని వస్తామని అన్నారు. స్ట్రాంగ్ రూమ్ లలో ఈవిఎం యంత్రాలను వరుస క్రమంలో భద్రపరచాలని, అందుకోసం ముందుగానే మార్కింగ్ ఏర్పాటు చేయాలని, స్ట్రాంగ్ రూమ్ పూర్తి కవరేజికి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, స్ట్రాంగ్ రూమ్ లో వద్ద పటిష్ఠ భద్రత వ్యవస్థ ఉంటుందని కలెక్టర్ తెలిపారు. స్ట్రాంగ్ రూమ్ వద్ద చేయవలసిన భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించాలని, సీసీ కెమెరాలు, బారికేడ్లను ఏర్పాటు చేయాలని అన్నారు. కౌంటింగ్ కేంద్రం వద్ద ఎన్నికల పరిశీలకుల కోసం ప్రత్యేక గది సిద్ధం చేయాలని, అందులో వేగవంతంగా ఉండే అంతర్జాలం, ఇతర అన్ని సదుపాయాలు పరిశీలకులకు కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సహాయ రిటర్నింగ్ అధికారులు వి.హనుమ నాయక్, బి.గంగయ్య, తహసిల్దార్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## పొన్నంకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

**4 సూర్య, చొప్పదండి**

రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసి పలువురు నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మాజీ టి పి సి సి బీసీ సెల్ రాష్ట్ర కో ఆర్డినేటర్, జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మాజీ టి పి సి సి ఎస్సీ సెల్ రాష్ట్ర కో కన్వీనర్ దొంత రమేష్ లు పొన్నం ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన అనంతరం శాలువా కప్పి సత్కరించారు.ఈ సందర్భంగా భవిష్యత్లో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.

## అంబరాన్నంటిన మంత్రి పొన్నం జన్మదిన వేడుకలు..

**సూర్య చిగురుమామిడి...**

రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదినం సందర్భంగా మండలంలో నిర్వహించిన వేడుకలు అంబరాన్నంటాయి. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కంది తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలలో కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ ఫ్లోర్ లీడర్ గీకూర్ రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టి మల్ల రవీందర్, జిల్లా అధికార ప్రతినిధి దాసరి ప్రవీణ్ కుమార్ నేత, జిల్లా అధికార ప్రతినిధి ఐ రెడ్డి సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కార్యకర్తలు మండల ప్రధాన కార్యదర్శి పూల లచ్చి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు,బీసీ సెల్ అధ్యక్షులు, ఎస్సీ సెల్ అధ్యక్షులు, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండీ శాబుద్ధిన్, మండల నాయకులు కోనేటి రాములు, గ్రామ శాఖ అధ్యక్షులు వంగ కనకయ్య, కవంపల్లి సంజీవ్, యువజన కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి జిల్లాల రమేష్, చిగురుమామిడి కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా సుంకరపల్లి ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం

**సూర్య మెట్‌పల్లి:-**

నర్మదా నది పుష్కరాల సందర్భంగా జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పటణంలోని ఓంకారేశ్వర స్వామి ఆలయంలో శ్రీ గురుదత్త బ్రాహ్మణ యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో బుధవారం లోక కళ్యాణార్థం శ్రీ పరమేశ్వరునికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం,విశేష అర్చనలు, అభిషేకాలు బిల్వర్చనలు విశేష పూజలు నిర్వహించారు.ఈకార్యక్రమంలో బృహతర సంఘ అధ్యక్షులు బ్రహ్మశ్రీ నారంభట్ల హరిప్రసాద్ శర్మ , ఉపాధ్యక్షులు బ్రహ్మశ్రీ సత్య కృష్ణ ప్రసాద్ శర్మ , ముఖ్య కార్యదర్శి బ్రహ్మశ్రీ మేడిపల్లి కృష్ణ శాస్త్రి , కోశాధికారి బ్రహ్మశ్రీ మునుగోటి రవికుమార్ శర్మ , సభ్యులు అరుణ్ శర్మ ,గిరిధర్ శర్మ ,శరత్ శర్మ తదితరులు పాల్గొన్నారు

## ఆదాని అంబానీ లను పెంచి పోషిస్తున్న మోడీ...

### - తెలంగాణకి మోడీ చేసిందేమిటి..?

### - విభజన హామీలు నెరవేర్చలేదు -టీజేయస్ చీఫ్ కోదండరాం

**సూర్య మెట్‌పల్లి:-**

కేంద్రంలో పరిపాలన సాగిస్తున్న నరేంద్ర మోడీ ఆదాని, అంబానీ లను పెంచి పోషిస్తూ వాళ్ళ ఆస్తులు పెంచుతున్నాడు తప్ప దేశానికి చేసింది ఏమీలేదని.ప్రత్యేక రాష్ట్రం అవిర్భావం తరువాత తెలంగాణకు ప్రధాని మోడీ చేసిందేమిటని టీజేయస్ చీఫ్ కోదండరాం ప్రశ్నించారు. బుధవారం మెట్‌పల్లి పట్టణంలో జరిగిన టీజేయస్ నియోజకవర్గ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు తర్వాత రెండు తెలుగు రాష్ట్రాలకు అమలు చేయాల్సిన విభజన హామిల్ని తుంగలో తొక్కరన్నారు. కనీసం వరంగల్ లో ఏర్పాటు చేస్తానన్న రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ని కూడా ఏర్పాటు చేయలేదన్నారు. స్వామి సోమనాథం కమీషన్ సిఫారసులు అమలు చేయకుండా , రైతువ్యతిరేక చట్టాలను తీసుకువచ్చి వ్యయసాయాన్ని నిర్వీర్యం చేశారన్నారు. రైతుల్ని, పేదల్ని ఆదుకోకుండా ఒక్క ఆదానిని, అంబానిని కోటీశ్వరులుగా చేస్తే సరిపోదన్నారు. కార్పొరేట్ రంగాన్ని ప్రోత్సహించడం కోసమే ధరల్ని పెంచి పేద, మధ్యతరగతి వ్యాపారులు కనుమరుగెయ్యేలా కుట్ర చేశారన్నారు. ప్రత్యేక రాష్ట్రం అందించిన సోనియాగాంధీ కోసం, రాహుల్ గాంధీ ఇచ్చిన హామీల కోసం ప్రస్తుతం ఇండియా కూటమికి టీజేయస్ మద్దతు ఇవ్వడం జరుగుతుందని, తాజా లోక్ సభ ఎన్నికల్లో మన రైతు నాయకుడు జీవన్ రెడ్డిని బారి మెజారిటీతో గెలిపించుకుందాం అన్నారు. ఈ సదస్సులో టీజేఎస్ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి కంతి మోహన్ రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగ రావు, టీజేఎస్ జిల్లా అధ్యక్షుడు చుక్క గంగారెడ్డి, కాంగ్రెస్, టీజేఎస్ నాయకులు చింతకుంటా శంకర్, అల్లూరి మహేందర్ రెడ్డి, రెబ్బటి మల్లయ్య యాదవ్, కంతి రమేష్, పసునూరి శ్రీనివాస్,వన్నెల శశి, తెడ్డు ఆనంద్, జిల్లపల్లి దిలీప్, శనిగారపు అశోక్, మ్యాన సతీష్, రాంపల్లి శ్యామ్, రంజాన్, రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు.

## రాజన్నను దర్శించుకున్న ప్రధాని మోదీ

### - ఆలయంలో గోమాత పూజ,ప్రత్యేక పూజలు

### - పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికిన ఆలయ అర్చకులు

**సూర్య, వేములవాడ**



పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా వేములవాడకు విచ్చేసిన భారత ప్రధాని నరేంద్ర మోడీ మొదటగా రాజన్న దర్శనానికి హెలికాప్టర్లో ఆలయ పార్కింగ్ స్థలంలో ఏర్పాటుచేసిన హెలీప్యాడ్ కు చేరుకున్న బిజెపి శ్రేణులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు.రాజన్న ఆలయానికి చేరుకొన్న ప్రధాని నరేంద్ర మోడీ కి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. గోమాతకు పూజలు నిర్వహించి,విగ్నేశ్వరుడికి,శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆయన స్వామి,అమ్మవార్లను దర్శించుకున్నారు. దర్శనం అనంతరం మహా మండపంలో ఆలయ అర్చకులు ఆయనకు ఆశీర్వచనం గావించగా, స్థానాచార్యులు అప్పాల భీమేశ్వర శర్మ స్వామివారి శేష వస్త్రాన్ని కప్పి,లడ్డూ ప్రసాదాలను అందజేశారు.

## ఘనంగా మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ జన్మదిన వేడుకలు

**సూర్య, హుజురాబాద్**

బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ జన్మదిన వేడుకలు బుధవారం హుజురాబాద్ పట్టణంలో కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, 13వ వార్డు ఇందిరానగర్ కాలనీలో జన్మదిన వేడుకలు జరిగాయి. కాంగ్రెస్ కార్యాలయంలో మాజీ చైర్మన్ వడ్లూరు విజయ్ కుమార్, 13వ వార్డులో యేముల పుష్పలత లు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి పెట్టారు. మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిష్టించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్సీ సెల్ మాజీ జెయింట్ కన్వీనర్ దొంత రమేష్ , దేశిని కోటి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సొల్లు బాబు, కాంగ్రెస్ కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి సందమల్ల బాబు, ఎన్ఎస్ యుఐ రాష్ట్ర నాయకులు తిప్పారపు సంపత్, మాజీ సర్పంచ్ నేరెళ్ల మహేందర్ గౌడ్, సందమల్ల నరేష్, జిల్లెల తిరుపతి రెడ్డి, దుబాసి బాబు, బిఆర్ గౌడ్, రాహుల్, కిరణ్ రెడ్డి, సాజిద్, కొలుగోరు శీను, సమ్మయ్య, అనిల్, పద్మ, రమ, సరోజన, రమ్య, అనూష, నరసింహం, జంగా అనిల్, పంజాల సతీష్, నారాయణ, సదానందం, ముక్క రవితేజ, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ జన్మదిన వేడుకలు

**సూర్య - మానకొండూర్**

మానకొండూరు మండలలోని పచ్చునూర్, అన్నారం,దేవంపల్లి, గ్రామాలలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షుడు నందగిరి రవీంద్ర చారి మండల నాయకులతో కలిసి పల్లె మీద కేక్ కోసి శుభాకాంక్షలు తెలియజేశారు. పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడుతున్న సమయంలో పార్లమెంట్లో ఆంధ్ర నాయకులు పొన్నం ప్రభాకర్ పై పెప్పర్ స్ప్రే తన ముఖంపై కొట్టినప్పటికీ తన ప్రాణాలు సైతం లెక్కచేయకుండా తెలంగాణ వాదాన్ని తెలంగాణ ప్రజల తరఫున పార్లమెంటులో వినిపించి తెలంగాణ సాధన కోసం కృషిచేసిన టైగర్ పొన్నం ప్రభాకర్ అని కొనియాడారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో పేద ప్రజల అభ్యున్నతికి మంత్రి పొన్నం ప్రభాకర్ కృషి చేస్తున్నారని తెలిపారు.పొన్నం ప్రభాకర్ గౌడ్ రానున్న రోజుల్లో అత్యున్నత పదవులతో పాటు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని వారు ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ వేడుకల్లో జిల్లా నాయకులు గసికంటి సంపత్, రేమిడి శ్రీనివాస్ రెడ్డి, కొత్తకొండ శంకర్ ,రామిడి తిరుపతి,మహమ్మద్ ఇర్ఫాన్,జడల రమేష్, బండి మల్లేశం,రామిడి తిరుమల్ రెడ్డి, వరహాల చారి, కనకం అశోక్, రొంటేల లక్ష్మారెడ్డి,బండి నరేష్, తాజుద్దీన్, పోత్తూరు హరీష్, నాగిరెడ్డి, గాడిచర్ల కొమరయ్య,కనుకుంట్ల రాములు, రేణికుంట బాబు తదితరులు పాల్గొన్నారు.